ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

కథా నిలయం
శ్రీకాకుళం

జూన్ 29, 2008

కథా నిలయం
శ్రీకాకుళం



బుల్లి తెర ఎంత మారిందీ !

హ్యాపీ బర్త్‌డే

(2008 జూన్-29 నుంచి- 2008 జులై-5 వరకు)

సిహెచ్. రవితేజ
జూన్-28
సువర్ణలత-రమేష్
చీమకుర్తి-ప్రకాశం

సిహెచ్. విశ్వతేజ
8సం॥, జూన్-30
నాగమణి-కుటుంబరావు
చిన్నమునగాల-ఖమ్మం

జి. జాహ్నవి
1సం॥, జులై-1
లక్ష్మి-శ్రీహరి
వేటపాలెం-ప్రకాశం

కె. శ్రీజ
6సం॥, జూన్-28
శిరీష-శేఖర్
కొత్తగూడెం-ఖమ్మం

సాయివెంకటేష్
4సం॥, జులై-5
నాగేశ్వరి-సన్యాసిరావు
అనగారం

ఆర్. సౌదామిని
జూన్-28
భాగ్యలక్ష్మి-రాజా
రేవతిసెంటర్-ఖమ్మం

కథా నిలయం



మార్క్సిజమే ప్రామాణికం

మన అతిథి

పేరు	:	విరియాల లక్ష్మీపతి
తల్లిదండ్రులు	:	భాగీరథి, వెంకటరావు
విద్య	:	ఎల్ఎంఇ, ఎఎంఐ
పుట్టిన తేదీ	:	1-7-1943, శాంతిపురం, విశాఖ
వృత్తి	:	విశాఖ పోర్టు ట్రస్టు నుంచి 2000లో ఉద్యోగ విరమణ, ప్రస్తుతం జిల్లా అధికార భాషా సంఘం సభ్యులు, సాహితీ కరదీపిక అభ్యుదయ సంపాదకత్వం.
ప్రవృత్తి	:	1960 నుంచి కథలు, కవితలు, నాటక రచన
అవార్డులు	:	అనిసెట్టి అవార్డు, పంచమవేదం నాటకానికి కళాసాగర్ అవార్డు, అభినయవేదం నాటకానికి సోమంచి యజ్ఞన్నశాస్త్రి అవార్డులు, అతడు అడవిని జయించాడు నాటకానికి జాతీయస్థాయిలో బహుమతి. విరియాల లక్ష్మీపతి రాసిన నాటకాలపై ఎయులో ప్రస్తుతం ఇద్దరు పిహెచ్‌డి చేస్తున్నారు.
నచ్చిన వ్యక్తులు	:	సాహిత్యంలో పురిపండా అప్పలస్వామి, ఆవంత్స సోమసుందర్, రాజకీయంగా గాంధీ, మార్క్స్, లెనిన్, ఆంగ్ల సాహిత్యంలో జేమ్స్ జాయస్, పాబ్లో నెరుడా, అలెగ్జాండర్ బ్లోక్,

మాక్సిం గోర్కీ, తెలుగులో శ్రీశ్రీ.

మరిచిపోలేని సంఘటనలు : గుంటూరు జిల్లాలో పంచమవేదం నాటక ప్రదర్శన అనంతరం రచయిత గురించి ప్రేక్షకులు ఆరా తీశారు. నేనే రచయితనని చెప్పడంతో నన్ను ఊరేగించారు. ఎద్దుల బండికి ఉన్న ఎద్దుల్ని తొలగించి, తామే కాడి మోశారు. వారి అభిమానాన్ని ఇప్పటికీ మరిచిపోలేను. ఇది కాక అభినయవేదం నాటకం ముంబైలో వేసినప్పుడు సోమంచి యజ్ఞన్నశాస్త్రి సన్మానించడం, తుమ్మల సాహితీ అవార్డు తదితర సంఘటనలు మరిచిపోలేనివి.

ఒక్క మార్క్సిజంతోనే మరో ప్రపంచాన్ని, వర్గరహిత సమాజాన్ని, అందరూ అందరికోసం బతికే సమాజాన్ని నిర్మించగలం. ఏ ఇతర ఇజాల (వ్యక్తివాదాల) వల్ల కమ్యూనిజాన్ని స్థాపించడం నిజం కాదు. సాధ్యం కాదు. కమ్యూనిజం ఒక సూత్రం. సమసమాజాన్ని స్థాపించేందుకు మార్క్సిజం ఒక్కటే మార్గమనే సత్యాన్ని చరిత్ర రికార్డు చేసింది. ప్రపంచం యావత్తూ అంగీకరించిన మందు మార్క్సిజం. మార్క్సిజం రష్యాలో పతనం కావడాన్ని పరిశీలిస్తే, ఎంతో ఐక్యంగా సాధించిన విజయాన్ని నిలబెట్టుకోవడంలో పప్పులో కాలేశారు. పంటుంది, భూముంది, నీరుంది, విత్తనాలున్నాయి, ఎరువులున్నాయి కానీ పంట పండించుకోవడం రాలేదు. అందువల్లే కూలిపోయింది. నేటి సమాజాన్ని ప్రపంచీకరణ దోపిడీవిధానం క్యాన్సర్‌లా పట్టి పీడిస్తోంది. సర్వకాల సర్వావస్థల్లోనూ ఇదే మందు ఏదేశమైనా సరే పనిచేస్తుంది. మతగ్రంథాలు పట్టుకుని పరిపాలించడం సాధ్యం కాదు. మార్క్సిజం మతం కాదు సైన్స్. సమాజాన్ని క్యాన్సర్‌లా పట్టిపీడిస్తున్న దోపిడీవ్యవస్థకు మార్క్సిజమే మందు. అమృతాంజనం లాంటి పైపూతలు పనికిరావు. సైన్స్ అంత ప్రామాణికమైనది మార్క్సిజం. ఇదే తమలపాకు, వక్క, సున్నం అన్నీ సమపాళ్లలో వేస్తేనే నోరుపండుతుంది. ఐక్యశక్తి వల్లే వర్గరహిత సమాజాన్ని సాధించగలం. స్వాతంత్ర్యం సిద్ధించడానికి గాంధీ సూత్రాలు ఎంతటి విలువైనవో, ఎంతటి శక్తిమంతవైనవో, సామ్యవాదం ప్రతిష్టించడానికి మార్క్స్ సూత్రాలు అంత శక్తిమంతవైనవీ, విలువైనవీ. నిలబెట్టుకునే సత్తా లేకపోతే మన స్వాతంత్ర్యం కూడా రేపు స్వదేశీ దొరల చేతుల్లోకి పోతుంది. బానిసత్వం మనల్ని మళ్లీ యథాప్రకారం పీడిస్తుంది. అందుకోసం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి. మార్క్స్ సూత్రాల ద్వారా సమసమాజాన్ని నిర్మించుకోగలం.

విరియాల లక్ష్మీపతి

ఈ సంచికలో....

టపా	...	2
మనసా తెలుసా	...	3
ఆరోగ్యం	...	6
సీరియల్	...	8
లాహిరిలో	...	10
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...

కథ ... 4

గారడీవాలా

రుచి	...	17
సినిమా	...	20
విజ్ఞాన వీచిక	...	21
కొత్త పుస్తకాలు	...	24

మంచిపుస్తకం ...22

వందేళ్ల చరిత్ర సారం

చూద్దామా ... 18

రాచరికపు ఆస్థానం

రాజస్థాన్



చాలా విషయాలు తెలిశాయి

జూన్, 15న ప్రజాశక్తి ఆదివారం అనుబంధం "స్నేహ"లో హ్యాపీ బర్త్‌డే ఫొటోలు చాలా బాగున్నాయి. మన అతిథిలో యు.వాసుకి అభిప్రాయాన్ని చదివాం. మర్చిపోలేని సంఘటనలతో చాలా చక్కగా ముచ్చటించారు. ఆడపిల్లను మగపిల్లవాడిని సమంగా చూడడమనేది మన ఇంటి నుండే మొదలవ్వాలంటూ ఆమె ఇచ్చిన సందేశం ముచ్చటగా వుంది. ఓ మంచి పుస్తకం 'నిప్పులాంటి నిజం రాజీవ్ హత్యలో రాక్షస వ్యూహాలు' చదివాం. తెలకపల్లి రవిగారు పుస్తక సమీక్షను కొనసాగించిన తీరు, ఓ ప్రత్యేకమైన శైలిలో ఉంది. ప్రపంచాన్నే కదిలించిన రాజీవ్‌గాంధీ హత్య దర్యాప్తులో డి.ఆర్.కార్తియకేయన్‌గారి కృషి చాలా చక్కగా కనిపిస్తోంది. మా చేతికందించిన ఈ పుస్తకం ఎంతో అమూల్యమైనది. ఆరోగ్యంలో ప్రచురితమైన 'కళ్ళు తిరుగుతున్నాయా?' చదివి చాలా విషయాలు తెలుసుకున్నాం. అసలు కళ్లు ఎందుకు తిరుగుతాయి? తీసుకోవాల్సి జాగ్రతలు ఏమిటి? క్లుప్తంగా వివరించారు. ధన్యవాదాలు. ఎస్. వెంకట్రావుగారి విజ్ఞాన వీచికలో మనిషికి ఎంత నీరు అవసరం, అసలు తాగకుండా జీవించగలడా? వంటి విషయాలు ఈ వ్యాసం వల్ల మాకు అర్థమయ్యాయి.

– కర్రా వరప్రసాద్, యలమర్రు కంద్రిక, కృష్ణాజిల్లా.

కథ చాలా బావుంది

ఆదివారం అనుబంధం జూన్ 15 నాటి స్నేహలో నాన్నా నన్ను క్షమించు కథ చాలా బాగుంది. రామనాథం లాంటి తండ్రులు ఉండగా చివరి క్షణాల్లోనైనా ఎవరూ ముందుకురారు. ఎవరికి వారే యమునా తీరులాగా ప్రవర్తిస్తుంటారు. అదే ఆ తండ్రి చనిపోతే ఆస్తి వాటాలను అడిగి ఎగబడుతుంటారు. ఆస్తులమ్ముకొని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పిన తరువాత ఆ తండ్రి చెప్పిన (నిలకడలేని రాజకీయాన్ని నమ్ముకొని, సుక్షేత్రం వంటి పొలాన్ని అమ్ముతావా? నేల తల్లిని నమ్ముకోవాలి గాని అమ్ముకోకూడదు) మాట అందరి హృదయాల్లోనూ గుచ్చుకున్నట్లుగా వుంటుంది. ఈ కథ నడిచిన తీరు బాగుంది. సూరిపండుగారికి అభినందనలు, (ఆరోగ్యం) కళ్ళు తిరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్.కిషోర్‌గారు తెలిపారు. ధన్యవాదాలు. మంచిమంచి కథలు, జోక్స్ అందించాలనీ స్నేహ అభిమానులు కోరుకుంటున్నారు. 'మేము బొమ్మలేస్తాం. మేము చిత్రకారులమే' అని చెప్పిన (జంతువుల) విచిత్రమైన సన్నివేశాలు చూసి ఆశ్చర్యపోయాం.

– అనుపోజు సత్యనాగరాజు, రాజీవ్‌నగర్ కాలనీ, విజయనగరం.

చిత్రవిచిత్రాలు

అలనాటి సినిమా విశేషాలు కళ్లకు కట్టినట్లుగా వారం వారం జె.పి.వైద్యగారు వివరించి చెప్పడం పాఠక లోకానికి ప్రత్యేక బహుమతిగా భావిస్తున్నాం. ఆనాటి మధురమైన పాటలు, సుమనోహరమైన దృశ్యాలను చిత్రీకరించటంలో సాంకేతిక నిపుణులు... నటీనటులు కఠోరంగా పరిశ్రమించారు. గ్రాఫిక్స్ లేని అలనాటి కాలంలో గ్రాఫిక్స్ మించి అద్భుతాలు చిత్రీకరించడం జరిగింది! నారదుడు, దేవతలు ఆకాశంలో విహరించడం, బకాసురుడిని రెండుగా చీల్చడం, డబుల్ ఫొటో హీరో, హీరోయిన్లు సూపర్‌హిట్ సినిమాలు, గోదావరి నేపథ్యంలో 'మూగమనసులు' చిత్రీకరణ నభూతో న భవిష్యత్. ఎన్టీఆర్ ఫేం తెలుగు ఆరాధన దృశ్యాలు, నామది పిలిచింది గానమై, వేణు గానమై దృశ్య చిత్రీకరణలు నేటి అనేక లక్షల మంది ప్రేక్షక హృదయాలందు... పదిలంగా ముద్ర వేయబడి ఉన్నాయి. ఇక ఆనాటి సినిమాల్లో ప్రత్యేక దృశ్యాలు ఈనాటికి సినిమా కళ అభ్యసించే వారికి పాఠ్యాంశాలు... ఆడవే జలకంబులాడవే (శోభన్‌బాబు హీరో), అహో ఆంధ్రభోజ శ్రీకృష్ణదేవరాయ (ఎ.ఎన్.ఆర్.హీరో), భారతమాతకు జేజేలు బంగరు భూమికి జేజేలు (ఎన్.టి.ఆర్.హీరో), తెలుగు వీర లేవరా! (కృష్ణ హీరో) భారతీయ సంస్కృతీ వైభవాలు చిత్రీకరించిన పాటలు. ఉత్తర, దక్షిణ భారతదేశ పుణ్యక్షేత్రాలు కథాపరంగా చిత్రీకరించిన చిత్రాలు గుర్తుకు వచ్చినప్పుడల్లా మానసిక ఆనందం కలిగిస్తూనే ఉన్నాయి... రాబోయే సంచికల్లో వైద్య గారి కలం నుంచి అలనాటి సిన్మా విశేషాలు, తమాషాలు, ఆనాటి నటీనటుల అనుభవాలు ఇంకెన్నో జాలువారాలని కోరుకొంటున్నాం.

– జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.

కవర్‌లో సమగ్ర సమాచారం ఇచ్చారు

బుష్ పాలనతో విసిగిపోయి కొత్త నాయకుడిని ఎన్నుకునే క్రమంలో అధ్యక్ష పదవి పొందగలిగే వ్యక్తిని గురించిన సమాచారాన్ని సమగ్రంగా ఇచ్చారు. ప్రపంచ రాజకీయాల్లో పెద్దన్న పాత్రను వహిస్తున్న అమెరికాకు కౌబాయ్ నాయకుడు ఒబామా అయినా, హిల్లరీ అయినా, క్యూబా, ఇరాక్‌ల విషయంలో వారి నెగెటివ్ ఆలోచనా విధానం మారాలని ఆశిస్తున్నాం. అలా కానట్లయితే అమెరికాలో రక్షణ వ్యయం మరింత పెరిగి ఆర్థిక మాంద్యం ఏర్పడక తప్పదు. అలాగే "చూద్దామా..." శీర్షికలో "చిరపుంజి" యందు దర్శనీయ స్థలాలను గురించి తెలుసుకున్నాం. మనదేశంలోని చారిత్రక స్థలాల విశేషాలను ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఒక శీర్షికను ప్రారంభిస్తే బాగుంటుంది. "అమెరికన్ దేగ" సీరియల్ వల్ల ఉపయోగమేంటో అర్థం కావట్లేదు. కాబట్టి ఈ సీరియల్‌ను త్వరగా ముగించాలి. కొత్త శీర్షికలను ప్రారంభించాలని మనవి...

– గొల్లమందల సురేష్ కుమార్, సీతారాంపురం,ఖమ్మం.

నిజంగా మంచి పుస్తకం

రాజీవ్‌గాంధీ హత్య దర్యాప్తుపై నిప్పులాంటి నిజం పుస్తక పరిచయం బాగుంది. కార్తికేయన్ దర్యాప్తు దోషులను పట్టుకోవడానికే చేసిన కృషిలో 1044 మందిని కోర్టులో హాజరు పరచడం అంతా ఉత్కంఠభరితంగా అనిపించింది. ఈ కేసు చారిత్రాత్మకమైనది. పార్వతీపురం కుట్రకేసు తరువాత ఇదే గొప్ప కేసు. నాన్నా నన్ను క్షమించు కథ నేటి సమాజానికి అద్దం పట్టింది. నేటి సమాజంలో ముసలి తల్లిదండ్రుల పరిస్థితి చాలా క్లిష్టంగా వుంది.

– టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖ

ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహి తులు, సహోద్యోగులు, ఇరుగు పొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించ చండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచి కరమైన వంటలు, అల్పా హారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుం టారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదల చుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031



అనవసరంగా ఏదైనా అంటే తట్టుకోలేను

నేను డిగ్రీ చదువుతున్నాను. అనవసరంగా నన్ను ఎవరైనా తిడితే వాళ్ళతో మాట్లాడాలనిపించదు. ఒకవేళ మాట్లాడాల్సి వచ్చినా కాళ్ళు చేతులు వణుకుతాయి. ఏడుపొస్తుంది. ఎంత ఆపుకుందామనుకున్నా కుదరడం లేదు. సలహా చెప్పగలరు?

– నర్సింగ్, పాలకొల్లు.

ఈ సమాజంలో అనేక రకాల వ్యక్తులుంటారు. రకరకాల ప్రవర్తనలు గలవాళ్ళు ఉంటారు. అందరూ మంచివాళ్ళు కాదు. అలాగని చెడ్డవాళ్ళూ కాదు. సమాజంలో ఎలా ఉన్నా సహజీవనం తప్పనిసరి. జీవితంలో కష్టసుఖాలు ఉంటాయి. రెండిటినీ సమానంగా స్వీకరించాలి. నువ్వు చెయ్యని తప్పుకి ఎవరో ఏదో అన్నారని బాధపడాల్సిన పనిలేదు. ప్రతి దాని గురించి వ్యతిరేకంగా ఆలోచించొద్దు. సరైన ప్రవర్తనే మంచి వ్యక్తిత్వాన్ని అలవరుస్తుంది. నీ మీద నీకు నియంత్రణ ఉంటే ఏ సమస్యా నీ దరిచేరదు. నీలో ఉన్న వ్యతిరేక ఆలోచనలను పరిశీలించి వాటిని పరిష్కరించుకోవటానికి కృషి చెయ్యి. మంచి పుస్తకాలు చదువు. రిలాక్సేషన్ టెక్నిక్స్, యోగా, ధ్యానం వంటివి ప్రాక్టీసు చెయ్యి.

నాలో నేనే మాట్లాడుకుంటా

నా వయసు 21 సంవత్సరాలు. నా సమస్య ఏమిటంటే నాలో నేను గట్టిగా మాట్లాడుతున్నాను. ఇంట్లో అందరూ 'నీకేమైంది? అలా పిచ్చివాడిలా మాట్లాడు కుంటున్నావు?' అంటున్నారు. ఈ సమస్య తొందరగా పరిష్కారమయ్యేలా ఒక చక్కని సలహా ఇవ్వగలరు?

– వంశీకుమార్, హైదరాబాద్.

మీరు తెలిసి గట్టిగా మాట్లాడుతున్నారో, తెలియక గట్టిగా మాట్లాడుతున్నారో తెలుపలేదు. ఒత్తిడి ఉన్నా పైకి మాట్లాడే అవకాశం ఉంటుంది. మీ ప్రవర్తనను మీరు చేసే పనిని, చదువును పరిశీలించుకోండి. మీ కుటుంబంలో ఏమన్నా

సమస్యలు వున్నా లేక ఎదుట వాళ్ళకు చెప్పాలనుకున్న విషయాలు చెప్పలేకపోయినా అలా జరుగుతుంది. మీ కుటుంబమంతా కలిసి కౌన్సెలింగ్ సైకాలజిస్టుని కలవండి.

పేరుకి మగాడినే కానీ...

నాకు శారీరకంగా అన్నీ మగ లక్షణాలే ఉన్నప్పటికి మానసికంగా అన్నీ ఆడ లక్షణాలే! నన్ను ఎందుకు మగవాడిగా పుట్టించాడని బాధ పెరిగిపోతోంది. ఆడపిల్లలా అలంకరించుకోవాలని, పనులు చెయ్యాలని అనిపిస్తుంది. దీనికి పరిష్కారం లేదా?

– సోదరుడు, గుంతకల్లు.

మీ సమస్యను "ట్రాన్స్ సెక్సువలిజమ్" అంటారు. ఇది వ్యతిరేక లింగం వారిలా దుస్తులు ధరించడం (ట్రాన్స్ వెస్టిజమ్) స్వలింగ సంపర్కం (హోమో సెక్సువాలిటీ)ల కన్నా భిన్నమైనది. మీ సమస్యను మీరు గుర్తించారు. పైగా మార్చుకోవాలనుకుం టున్నారు. మీలో త్వరగా మార్పులు వస్తాయి. "సైకోథెరపీ" బిహేవియర్ థెరపీల ద్వారా స్వలింగమంటే ఉన్న అయిష్టతను తగ్గించి మీకు మీరుగా ఒక చక్కటి మగాడిలా బతికేలా చెయ్యవచ్చు. తీవ్రంగా ఉంటే "సెక్సు మార్పిడి ఆపరేషన్" చేయించుకోవచ్చు. అయితే ఇది ఖర్చుతో కూడిన పని. మానసిక వైద్యుని సహాయంతో కౌన్సెలింగ్ చేయించుకోండి.

ఒప్పుకోలేదని తప్పు చేశా...

నేను డాక్టర్ని. అమ్మానాన్నలకు ఒకే కొడుకుని. బాగా డబ్బుంది. అమ్మ, నాన్న నేను ఏది అడిగితే అది ఇచ్చేవారు. అయితే ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి కాదంది. అది తట్టుకోలేక ఆమెను రేప్ చేశాను. అప్పటి నుండి ఆ అమ్మాయి నాతో మాట్లాడడం లేదు. నాలో నేను కుమిలిపోతున్నాను. ఏ పనీ చెయ్యలేకపోతున్నాను. సలహా చెప్పగలరు.

– సురేష్, గుంటూరు.

ఏకపక్ష ప్రేమ సమస్యలను తెచ్చిపెడుతుంది. మనం ఒకరిని ఇష్టపడినంత మాత్రాన ఆ వ్యక్తి మనల్ని ఇష్టపడాలనుకోవడం మానసిక లోపాన్ని సూచిస్తుంది. సామాజిక సంబంధాలను నెరపడంలో సరైన సమయస్ఫూర్తి లేకపోవడానికి కారణం కుటుంబం, విద్యాలయాల నుంచి సరైన శిక్షణ లేకపోవడమే. మీ పశ్చాత్తాపాన్ని క్షమాపణను నేరుగా చెప్పండి. మీ అమ్మగారికి చెప్పి ఆ అమ్మాయితో మాట్లాడమనండి. ఆ అమ్మాయి ఒప్పుకుంటే పెళ్లి చేసుకుంటానని తెలియజేయండి. మీరు చేసిన తప్పును ఒప్పుకోవటమే నిజమైన పశ్చాత్తాపం. పిల్లల విషయంలో అతి గారాబం మంచిదికాదు. కాబట్టి మీ కుటుంబం అంతా కలిసి ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కి వెళ్ళండి.



కథ

యర్నాగుల సుధాకర రావు

గారడీవాలా

"రేయ్ సాయిబూ! ఏట్రా ఈ రోజు మా జోరుమీదున్నావు. ఏటి గారడీ ఆటలు ఎక్కువేసినావా?" కల్లుపాకలో పక్కనే కూర్చుని అడిగాడు పెద్దరైతు దగ్గర పనిచేసే సన్నాసి.

"మూడు ఆటలు ఎప్పటిలాగునే ముగించేసరికి నాకున్న శక్తి మొత్తం అయిపోద్ది. వేరే ఆటలు ఎక్కడ ఎయ్యగలనురా! ఇయ్యాల రైల్‌టేషన్ కాడ ఒకాట ఏసినానురా! అక్కడ పెద్దోడు ఒకడు కారులోంచి కన్నార్పకుండా సూసాడు. ఆట అయినాక నన్ను కారుకాడికి పిలిసి "ఓయ్‌సాయిబూ నువ్వు గారడీ సివర్లో చూస్తున్న వారిపైకి తాబీజు ఇసిరావు. నాకో తాబీజు ఇవ్వగలవా అని అడిగాడు"

"ఇచ్చేసి ఎంత కొట్టేసినావు" కళ్లు పెద్దవి చేసి సన్నాసి అడిగాడు.

అలా ఇద్దరూ కబుర్లాడుకుంటూ తాగినంత తాగి మెల్లగా లేచారు. సాయిబు తాగిన దానికి చెల్లించి రోడ్డుమీద మెల్లగా ఒకరినొకరు పట్టుకుని నడవసాగారు.

"అవున్రా సాయిబూ! నాకు ఒకొంద అప్పియ్యరా!" సన్నాసి చెవిదగ్గర జోరీగలా గుయ్‌మంటూ అడిగాడు.

"ఒంద ఇందా, సెప్పడం మరిశాను. తాబీజు ఐదొందలకు అమ్మినట్టు నా బీబీకి సెప్పకురా! అది లెక్కలు అడుగుద్ది. తాగినదంతా దిగిపోద్ది. ఇయ్యాల నువ్వునాకు కల్లు పోయించావని ఒకమాట సెప్పిసి ఎళ్లిపోరా!"

"ఏటీ సెప్పాలిరా ఆమధ్య నా పెళ్లిరోజు అని సెప్పాను. ఇయ్యాల పుట్టినరోజు అని సెబితే బావుంటాదా?"

"నువ్వు ఏటిసెప్పినా బీబీ నమ్ముతాదిరా! నువ్వు పెద్దరైతుకాడ పాలేరు. మాకంటికి మాగొప్పోడివి. నీకు ఎదురులేదు. సెప్పీరా బాబూ"

ఇద్దరు సాయిబు గుడిశె ముందు ఆగారు. సాయిబు అక్కడ వున్న నులకమంచం మీదపడి సొమ్మసిల్లిపోయాడు. "భయ్యా ఏటయ్యా ఇది. పాములు ఆడించుకుని బతికేటోళ్లం. మీలాటోళ్లతో మాకు నేస్తాలేటి. పీకమొయ్య తాగించికాని ఒదలవు. తాగినోడు తొంగుంతాడా! ఈ రాత్రి అంతా పాగల్ మాదిరి ఏదో కూస్తాడు. నడిరాత్రి లేస్తాడు పాముబుట్టల్ తీసి పాముల్ని వదిలేస్తాడు. నా పెద్దబిడ్డ ఉంటే పాముల్ని బుట్టలోకి ఎత్తుతాడు. లేకుంటే పాములు చేజారిపోతాయ్. రేపు ఎలా గారడీ నడిచేది. పాములు లేకుండా గారడి చూసేది ఎవరు?" అని ఏడ్చింది. సన్నాసి మారు మాట్టాడకుండా వెళ్లిపోతాడు.

☆ ☆ ☆

భళ్లున తెల్లారింది. సాయిబు ముఖంపై ఎండ ఘాటెక్కడంతో లేచి కూర్చున్నాడు. "అరే బద్మాష్ పాము బుట్టల్ అలాపడుతున్నాయి. కొంపదీసి అబ్దుల్ రజాక్‌గాడు జైలునుంచి వచ్చాడా ఆడిపనే ఇది. ఆడి తాతల్‌నాటి గారడీ ఆడికి లేకుండాపోయింది. బడాచోర్ అయ్యిండు ఎలా గారడీ నిలుస్తాది. అందుకే వాడికి మనగారడీమీద బహుత్‌గుస్సా" నులకమంచంమీద నుంచి ఎగిరిగెంతాడు.

"అరే చుప్ అబ్దుల్‌గాడు జైలులోంచి రాందే. నేను రాత్రి సిన్మాకు ఎళ్లిపోయాను. లేకుంటే నువ్వు ఇసిరి కొట్టిన పాముల్ని పట్టి బుట్టకెత్తడం నాకు కొత్తకాదుకదా!" కొడుకు రహీమ్ టీ గ్లాసు చేతిలో పెట్టాడు.

అంతలోనే ఒకడువచ్చి "రేయ్ సాయిబూ సర్పంచు ఇంటిలో పెద్దపాము దూరిపోయి చూరుకు చుట్టుకుపోయింది. ఉన్న పళంగా తీసుకురమ్మన్నాడు" అన్నాడు.

"నువ్వు ఎల్లు. నీ ఎనకపడి వస్తాను" అని ఒక ఖాళీ పాముబుట్ట అందుకని పరుగెత్తాడు సాయిబు. గుడిశెలోంచి బూబమ్మ బయటికి వచ్చి ఆనందంగా చూసింది. ఒకపాము దొరుకుతున్నందుకు ఆమె ముఖం వెల్లివిరిసింది. మరి గారడీ ఆటలకు ఢోకాలేదు.

☆ ☆ ☆

అక్కడున్నవారందరూ చేతులెత్తి దండాలు పెడుతూనే ఉన్నారు. అప్పుడు వచ్చాడు సాయిబు. అక్కడివారి మాటలు విన్నాక సాయిబుకు రకరకాల ఆలోచనలు మెదడులో చెలరేగాయి. బుట్ట కిందపడేశాడు. కూర్చుండిపోయాడు.

"అదేందిరా సాయిబూ పామును పట్టుకోరా అని పిలిస్తే నీయవ్వ నేలమీద చతికిలబడ్డావు." సర్పంచు బంధువొకడు అడిగాడు.

అక్కడ క్షణాల్లో నిశ్శబ్దం ఆవరించింది. "అయ్యా అది మామూలు సర్పంకాదు. జాతి పామది. నరుడికి కనపడదు. కనపడింది అంటే సాలా అదృష్టం అనే సెప్పాలి. మీదయవల్ల నేను సూసినాను. కాని అది జాతిపాము దాన్ని పట్టుకోవడానికి నా శక్తి సాలదు. నాకు ఎందుకో భయంగా వుంది. దరిదాపులకు ఎల్లలేకపోతన్నాను"

"సంపీసినావురా! పాములు పట్టుకుని బతికేటోడివి నీకు భయమేందిరా! నన్ను సూసి నా ఆట ఆడతన్నావురా! పాము పట్టీసి ఊరవతల ఒగ్గీసినావా! సరే. నాకొందే నీగుడిశెకు అగ్గెట్టిస్తాను" అంటూనే సర్పంచు సాయిబును లేవనెత్తి "పదరా" అని పశువులశాలలోకి తీసుకుపోయి తనకోసం తెచ్చుకున్న విస్కీసీసా అందించాడు. "తాగేసి గుండెనిండా దవిరం తెచ్చుకుని నాపని సేసిరా!" హాఫ్ బాటిల్ ఇచ్చాడు. ఖరీదైన ఆ బాటిల్ చూడగానే ఒక్కసారి వెన్ను జలదరించింది. ఒక మూలకూర్చుని తాగేసాడు. క్షణాల్లో మద్యం సాయిబులో పనిచేయసాగింది. చివాల్నలేచాడు. "పదా పెశిడెంటూ! ఈసాయిబు ముందు జాతిపాముకాదు దాని బాబుపాము అయినా తలొగ్గాల్సిందే. మందుతాగినాక గుర్తుకొచ్చింది. నాదగ్గర పాముల్ని తలదింపించే మణి ఉంది. అది నాజేబులో ఉంది. ఇది సూపితే ఆ పాము చూరు దిగాల్సిందే. మన సేతిలో పడాల్సిందే" పెద్దఅంగలతో పామున్న గదిలోకి వెళ్లాడు.

"ఒరే సాయిబూ ఆ పాముకు అపకారం తలపెడితే

"మేంఒప్పుంరా! దానికి ఎలా పట్టినోడివి అలానే వదిలేయ్‌రా కోరలు తీయడం ఇసం పిండడం లాంటివి సేస్తే ఒప్పంగాక ఒప్పం" ఆడాళ్లు కొందరు సాయిబును పట్టుకుని హెచ్చరించారు.

నిచ్చెన పట్టుకుని తడబడుతూ ఎక్కాడు సాయిబు. పాము బుసలు కొట్టసాగింది. నిచ్చెనసగంలో సాయిబు ఆగి నా మణి సూస్తే సాలు 'దీని మూడు పూజల్లో ఒకపూజ బంద్ అవుద్ది' అని జేబులోంచి చిన్న పొట్లాంతీసి విప్పి మణి తీసి పాముకు చూపాడు. ఆ పాము బుసమానేసింది. అంతే నాగమణి ప్రభావం అని సంభ్రమంగా చెప్పుకోసాగారు. పామువైపు మణి తిప్పసాగాడు. పాము మణికి అనుగుణంగా తల తిప్పసాగింది. బాగా తాగినందున సాయిబుకు పాము దగ్గరలో తన చేయి ఉన్నట్టు తెలియలేదు. అప్పటికే ఆ పాము ఆగదిలో వందలాది అగరుబత్తీలు పొగలు వలన, అరటిపండ్లతో కొట్టడంవలన చిర్రెత్తిపోయి ఉన్నందున గురిచూసి సర్‌మని ముందుకు దూసుకువెళ్లి సాయిబు చేతిమీద పొడిచింది. ఒక్కసారి కరెంటు షాక్ అయినట్టుగా ఫీలయి క్షణాల్లో పాము కాటేసిందని తెలుసుకుని నిచ్చెనమీద నుంచి జారి జనాలమీదపడ్డాడు. అక్కడ చూస్తున్నవారంతా భయపడిపోయారు. సాయిబులో వెంటనే పెనుమార్పులు ప్రారంభం అయ్యాయి. నేలమీద కూర్చుని కాటుపడ్డ చేతిని నొక్కుకుంటూ విలవిల లాడుతున్న సాయిబును "అదేటిరా అలా చేష్టలుడిగిపోతున్నావు. నీకాడ మణి ఉందికదరా దాన్ని కాటుకాడ తగిలించురా సర్రన లాగేస్తాది అని నువ్వేసెప్పి ఇప్పుడు పెట్టకున్నావేట్రా! తాగింది ఎక్కువై ఏటిసేయాలో పాలుపోడంలేదురా. ఏది ఆమణి ఇటు ఇయ్యరా! ఏదిరా కాటు దానికి తగిలిస్తాను. ఇసం లాగేస్తే నువ్వు ఈసారి నిచ్చెన సగం ఎక్కి లెచ్చర్లు దంచకురా బోషిడీకే" సర్పంచ్ కోపంగానే అంటూ సాయిబు పక్కనే పడున్న మణిని అందుకుని చేతికాటుపై రుద్దాడు. అప్పటికే చేయి వాపుదేలింది. అక్కడ రంగు మారిపోసాగింది.

"అయ్యా! నన్ను పెద్దాసుపత్రికి తీసుకుపొండి. ఇల్లాగయితే నేను బతకను. నాఒల్లంతా ఇసం పాకిరేస్తంది. సలపరంగా ఉంది. సచ్చిఊరుకుంతాను. నా పిల్లలు అనాదలయిపోతారు. ఈ మణి నా పేణం నిలపదు" చేతులు జోడించాడు. అక్కడ మణి ప్రభావం చూడాలనుకున్నవాళ్లంతా నోళ్లు వెళ్లబెట్టారు.

"ఏట్రా నువ్వంటున్నది ఈమణి ఒత్తిదేనా! మరి ఈదానికి ఎంతసెప్పినావురా. వచ్చిరాగానే పామును పట్టేసుకుని పోయిఉంటే ఈ పాటికి నీకొంపలో నేనిచ్చిన దాంతో జల్సాగా ఉండేవాడివి. తప్పుడు నాకొడకా! మీదకు తెచ్చుకున్నావు. ఇప్పుడు ఎవడోఒకడి కారో జీపో అడిగి తీసుకుని రావాల. సావుబతుకులమద్య ఉన్నోడంటే ఎవడూ ఇవ్వడు. అనేవి జరిగేవికావు. నీకు బస్సులో పెద్దాసుపత్రికి పంపే ఏర్పాటు చేస్తాను. మరి నాపాము సంగతేట్రా?" కోపంగానే అడిగాడు.

"నాపెద్ద కొడుకును పిలిస్తే పట్టేస్తాడు."

వెంటనే సాయిబు ఇంటికి కబురు పంపారు. క్షణాల్లో వచ్చాడు రహీమ్. తండ్రిని చూసి బావురుమన్నాడు.

"రేయ్ ఏట్రా వేషాలు ఏస్తన్నారా నాఇంటిలో చూరుకు పాము నులపల చుట్టుకుని ఉంటే అది కట్టుకట్టింది, జాతిపాము, మణి సూపితే కిక్కురుమనదు ఇవన్నీ పేలి ఈసాయిబుగాడు దాని కాటుతిన్నాడు. నువ్వేటిరా ఈడిమీదపడి ఏడిసేసి నా ఇంట్లో పాము అలా ఒగ్గేసి పోతార్రా. ముందు ఆ పామును పట్టుకుని దూరంగా తీసుకుని పోవాల, లేకుంటే ఒప్పేదిలేదు. మీఇద్దరిని ఒక్క అడుగు కదలనీయను" సర్పంచ్ గంగవెర్రులెత్తి పోయాడు.

సాయిబు దీనంగా కొడుకువైపు చూసాడు. పదహారేళ్ల రహీమ్ వెంటనే నేలమీదపడున్న చిన్న కర్రముక్కను పట్టుకుని నిచ్చెనమీదకు వెళ్లాడు. చూస్తుండగానే పాము పడగవిప్పి మీదకు వస్తున్న రహీమ్‌ను చూసి బుసలు కొట్టింది. దాని తలను ఆ చిన్న కర్రముక్కతో దూలంకేసి గట్టిగా నొక్కిపట్టి దాని తలను గట్టిగా పట్టుకుని ఒక్క గుంజు గుంజాడు. అంతే నాలుగు చుట్టలు క్షణాల్లో వదిలేసి అంతోటి పాము అతడిచేతిలో వేలాడింది. ఆవెంటనే అతడి చేతికి చుట్టుకుంది. పాము పట్టుకుని నిచ్చెన దిగిపోయాడు. కిందనుంచి చూస్తున్నవారు పూర్తిగా చేష్టలుడిగిపోయారు.

అమ్మలక్కలు పూజలు, దండాలు మరిచిపోయి "ఓలమ్మో ఆగుంటడు చేతిపట్టు ఒగ్గేసినాడంటే మనమీద పడగలదు" అని దశదిశలు పరుగులు తీశారు.

తన చేతికి చుట్టుకున్న పాము చుట్టల్ని లాగి పాముబుట్టలోకి

"పెశిడెంటు పెద్ద డాట్టర్‌తో మాట్టాడాడు. పాము మందు ఇస్తారంట. నీకేం కాదు. బయపడకు."

"ఆ పాముమందులు నాగుబాము పోటుకాడ పని సేయవురా!"

"ఇదిగో నా బుట్టలో ఆపాముంది పోటుకాడ పనిసేయవురా!"

"ఇదిగో నాబుట్టలో ఆపాముంది నీకేమైనా అయితే దీన్ని బతికుండగానే కాల్చి బూడిదసేస్తాను"

"ఒద్దురా బేటా! ఆ పాముల వలనే మనం మాతాతల నుంచి బతికినాం. ఆ పామును కోరలు తీసి నువ్వు గారడీ నడుపుకో మరోపని చేస్తే మన ఇల్లు నడవదు. ఆకలితో చావాలి. బుట్టలో పామును గారడీ ఆటలో జనాలకు సూపించి ఈపాము జాతిది నాతండ్రిని సంపింది అని సూపినావంటే నీకు సాలాకాలంలవరకు బాగా చిల్లర పడుద్ది. నువ్వు నాలా తాగుడుకు బానిస కాకురా"

"అబ్బాజాన్ నాకు ఇవ్వన్నీ సెబుతున్నావు అంటే నువ్వు నిజంగా సచ్చిపోతావా? నువ్వు లేనప్పుడు ఈ సైతాన్‌పామును బతకనిస్తానా?"

చేర్చి మూతమూసి నలవైపులా పురితాడుతో కట్టేశాడు.

"ఈదానికేనురా పామును భూతంలా సూపించి నీతండ్రి పేణం మీదకు తెచ్చుకున్నాడు. సాయిబును తీసుకుపదండిరా" అక్కడ తన మనుష్యులకు పురమాయించాడు.

అప్పటికే సాయిబులో విషం పనిచేయసాగింది. కనురెప్పలు మూతలు పడసాగాయి. అతడిని అంతాకలిసి రోడ్డు మీదకు తెచ్చారు. బస్సులో పెద్దాసుపత్రికి తీసుకుపోయారు.

బెడ్‌మీదకు చేర్చబడేసరికి సాయిబు కొడుకు కోసం చూశాడు చేతిలో పాము బుట్ట పట్టుకుని ఏడుస్తూ ఒకమూల కన్పించాడు.

"బేటా రహీమ్ ఇటురారా! ఎందుకురా ఏడుస్తావు? ఏ రోజైనా పోవాల్సిందే కదా! మనవద్ద ఉండే మణిని పెద్దధరకు అమ్ముకోవాలనుకున్నాను. ఇలా అయ్యింది. నేను బ్రతకను. ఎందుకంటే నాకు పొడిచింది నాగుబాము. ఇక్కడ మనలాంటి పేదోళ్లకు వైద్యం చేయరు"

"పెశిడెంటు పెద్ద డాట్టర్‌తో మాట్టాడాడు. పాము మందు ఇస్తారంట. నీకేం కాదు. బయపడకు."

"ఆ పాముమందులు నాగుబాము పోటుకాడ పని సేయవురా!"

"ఇదిగో నాబుట్టలో ఆపాముంది. నీకేమైనా అయితే దీన్ని బతికుండగానే కాల్చి బూడిదసేస్తాను"

"ఒద్దురా బేటా! ఆ పాముల వలనే మనం మాతాతల నుంచి బతికినాం. ఆ పామును కోరలు తీసి నువ్వు గారడీ నడుపుకో. మరోపని చేస్తే మన ఇల్లు నడవదు. ఆకలితో చావాలి. బుట్టలో పామును గారడీ ఆటలో జనాలకు సూపించి ఈపాము జాతిది. నాతండ్రిని సంపింది అని సూపినావంటే నీకు సాలాకాలం వరకు బాగా చిల్లర పడుద్ది. నువ్వు నాలా తాగుడుకు బానిస కాకురా"

"అబ్బాజాన్ నాకు ఇవ్వన్నీ సెబుతున్నావు అంటే నువ్వు నిజంగా సచ్చిపోతావా? నువ్వు లేనప్పుడు ఈ సైతాన్‌పామును బతకనిస్తానా?"

"బేటా నీకు నేను చివరగా కోరిందదే. పాముల్ని నీవు సంపకూడదు. అవే మనకు ఇంత బువ్వపెట్టేవి. నా సావులో దాని తప్పులేదు."

డాక్టర్ వచ్చి "ఏయ్ పోరా అవతలికి! పాముబుట్టతో వచ్చేశావు. ఈమధ్య స్నేక్‌బైట్సు కేసుల్లో ప్రతివాడు కాటేసిన పామును చంపి తీసుకొస్తున్నారు. నువ్వేంటిరా ఏకంగా బుట్టలో వేసుకుని వచ్చావు పో!" కసురుకున్నాడు.

రహీమ్ తండ్రి వైపు ఏడుస్తూ చూసి అవతలికి వెళ్లిపోయాడు. వెడుతున్న కొడుకును ఇదేకడసారి చూపు అన్నట్టు చూసి మగతగా పడున్న కళ్లుమూసుకున్నాడు సాయిబు. ఆ తరువాత అతడు మరి ఈ లోకాన్ని చూడలేదు.

ఇప్పుడు రహీమ్ తండ్రి వారసత్వంలో గారడీ జనాలమధ్య చేయసాగాడు. ఆ గారడీలో ప్రత్యేకం నా తండ్రిని చంపిన పామును ఆట చివరిలో ప్రదర్శిస్తాను అని చెప్పేవాడు అప్పటికే గారడీసాయిబు మరణించిన వైనం పత్రికలలో రావడంవలన జనాలలో హంతకి పామును చూడాలని ఉత్కంఠ... దండిగా కాసులు రాలేవి.

❋

వాతావరణంలో మన చుట్టూ ఎన్నో రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగస్ లాంటివి అదృశ్యంగా దాగి వుండి ఆహారంతోపాటు మన శరీరంలోకి ప్రవేశించటానికి తహతహ పడుతుంటాయి. జలుబు నుండి ఫ్లూ దాకా ఎన్నో వ్యాధులు గాలిలో తేలియాడే వైరస్‌ల వల్లే సోకుతాయి. వీటి బారి నుండి శరీరాన్ని రక్షించేది శరీరంలో వుండే రోగనిరోధక వ్యవస్థ! దీన్ని పటిష్టపరచుకోవటం ద్వారా శరీరాన్ని మనం రోగాల బారి నుండి రక్షించుకున్న వాళ్లమవుతాం. ఆరోగ్యం గురించి ఆలోచించినప్పుడు మొదట రోగనిరోధక వ్యవస్థ మీద దృష్టి నిలపాలి. మాటిమాటికి ఇన్‌ఫెక్షన్స్‌కి గురవుతూ శరీరం రోగాల బారిన పడుతోంటే రోగనిరోధక వ్యవస్థ బలహీనపడిందనీ, దానిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనీ అర్థం చేసుకోవాలి. ఆ వివరాల్లోకి వెళితే...

వి. నవీన్ కమార్



వ్యాధులు రాకుండా నివారించడమెలా?

రోగనిరోధక వ్యవస్థను పటిష్ట పరచుకోవటానికి వ్యాయామాలు చక్కగా ఉపకరిస్తాయి. వ్యాయామం చేయటం వల్ల రోగనిరోధక సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. గుండె, ఊపిరితిత్తుల కండరాలు బలపడతాయి. వయస్సు పెరుగుతున్న కొద్దీ సహజంగానే రోగాల్ని తట్టుకునే శక్తి తరిగిపోతుంటుంది. కాని వ్యాయామాలు ఇలా తరిగిపోవటాన్ని అడ్డుకుంటాయి.

అమెరికాలో ఇటీవల ఒక పరిశీలన జరిపారు. రెగ్యులర్‌గా వ్యాయామాలు చేస్తూ ఫిట్‌నెస్‌లో వున్న 70 ఏళ్ళు పైబడ్డ వారిలో రోగ నిరోధక శక్తి... వాళ్ళలో సగం వయసున్న మహిళల రోగనిరోధక శక్తితో సమంగా వున్నట్లు తేలింది. అంతేకాదు. ఏ పనీపాటా చేయని అదే వయస్సు ముసలివాళ్ళ రోగనిరోధకశక్తికంటే 55 శాతం హెచ్చుగా ఉన్నదట. మరో విషయం ఏమిటంటే మంచి ఫిట్‌నెస్‌లో వున్న 70 ఏళ్ళు పైబడ్డ ఈ ముసలమ్మలంతా కూడా 60 ఏళ్లు పైబడ్డాక వ్యాయామం ప్రారంభించారట. దానిని బట్టి అర్థమయ్యేది ఏమిటంటే వ్యాయామం ప్రారంభించటానికీ, వాటి నుండి లాభాలను పొందటానికీ ఒక వయస్సంటూ ఏమీ లేదు. ఏ వయస్సు నుంచైనా, ఆఖరుకు ముసలి వాళ్ళయ్యాక కూడా ప్రారంభించొచ్చు.

అతి వద్దు

కొంతమంది క్రీడాకారులు, ముఖ్యంగా పరుగుపందాలలో పాల్గొనే వాళ్ళు ఎక్కువగా శ్వాస సంబంధమైన ఇన్‌ఫెక్షన్స్‌కి గురవుతుండటం కనిపిస్తుంటుంది. దీనికి కారణం వాళ్ళు అతిగా ట్రెయినింగ్‌లో పాల్గొనడం తప్ప మరొకటి కాదు. రోగనిరోధక వ్యవస్థను కుంగదీసేది ఎక్సర్‌సైజులు కావు. ఆ ఎక్సర్‌సైజులలోని తీవ్రత! వ్యాయామం ఎప్పుడైనా మితంగా చేయడం మంచిది. అయితే మితమంటే ఎంత ? వారంలో అయిదు రోజులపాటు 45 నిముషాల చొప్పున చురుకైన వ్యాయామాలు చేసేవాళ్లను సరిపడా ఎక్సర్‌సైజులు చేస్తున్న వాళ్ళకింద తీసుకోవచ్చు. ఇలాంటి వాళ్ళ రక్తాన్ని లేబొరేటరీలో పరీక్షించినప్పుడు అందులో ఇన్‌ఫెక్షన్స్‌తో పోరాడే తెల్లరక్త కణాలు చాలా చురుకుగా పనిచేస్తున్నట్లు వెల్లడైంది.

అమెరికాలో జరిగిన మరొక పరిశోధనలో ఎయిడ్స్ తాలూకు హెచ్.ఐ.వితో బాధపడుతున్న వ్యక్తుల్ని పది వారాలపాటు సాధారణ ఎక్సర్‌సైజ్ ప్రోగ్రాముల్లో పాల్గొనేటట్లుగా చేశారు. వారిలో టి-సెల్ కణాల సంఖ్య పెరిగినట్లుగా వెల్లడైంది (రోగనిరోధక వ్యవస్థలో ఈ టి-సెల్స్ చాలా ముఖ్యమైనవి. ఇవి శరీరంలో రోగాల్తో పోరాడే గుణాల్ని క్రమబద్ధీకరించటమే కాకుండా వైరల్ ఇన్‌ఫెక్షన్స్‌ని పారద్రోలటానికి కూడా ఉపకరిస్తాయి. ఈ కణాల సంఖ్య పడిపోవడం ఎయిడ్స్ వ్యాధి ప్రధాన లక్షణం).

జలుబు - ఫ్లూ

జలుబు, ఫ్లూ లాంటి అంటువ్యాధులు గాలిలోని వైరస్‌ల ద్వారా సోకుతాయి. మనకు ఇతరుల నుంచి త్వరగా సంక్రమించే అంటువ్యాధులివి. (ఎక్కువగా ఇవి చలికాలంలో సోకుతుంటాయి). ఇందుకు కారణం ఏమిటంటే చలికాలంలో మనం తలుపులన్నీ వేసేసుకుని అందరం లోపలే వుండి (ఆఫీసులలో గానీ ఇళ్ళలో గానీ) ఒకరి గాలిని ఒకళ్ళం పీల్చుకోవడం. దీనివల్లే వైరస్‌ల వ్యాప్తికి తోడ్పడుతుంటాం. ఈ సమయంలో కిటికీ తలుపులన్నీ తెరిచి వుంచుకొని లోపలికి గాలి ధారాళంగా వచ్చేట్లు చూసుకుంటే జలుబు అంత తేలికగా అంటుకోదు.

తెల్ల రక్తకణాలు

రోగనిరోధక శక్తి ప్రధాన ఆయుధం రక్తంలో వుండే ల్యూకోసైట్స్ అనే తెల్ల రక్త కణాలు. ఇవి శరీరంలోకి ప్రవేశించిన ఏ శత్రువునైనా (వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్) నిర్మూలించటానికి వివిధ రకాలుగా పనిచేస్తాయి. కొన్ని

తెల్ల రక్త కణాలు శత్రువును చుట్టుముట్టి నాశనం చేయటానికి ప్రయత్నిస్తే మరికొన్ని ప్రత్యేకమైన యాంటీబాడీస్‌ని తయారుచేసి వాటి ద్వారా నాశనం చేయటానికి ప్రయత్నిస్తాయి.

ల్యూకోసైట్స్ రక్త ప్రవాహంతో పాటు మన శరీరమంతా కలయ తిరుగుతూ, సూక్ష్మాతి సూక్ష్మ రక్తనాళాల ద్వారా శరీర కణాలలోకి ప్రవహించి శత్రు నిర్మూలనకోసం గస్తీ తిరుగుతాయి. అవసరం లేనప్పుడు లింఫ్ గ్రంథులతో కనెక్ట్ అయివుండే లింఫ్ నాళాలలోకి చేరుకుంటాయి. మెడ, మొల, చంకల వద్ద వుండే ఈ లింఫ్ గ్రంథులు ఇన్‌ఫెక్షన్‌కి గురైనప్పుడు ఉబ్బి గవద బిళ్ళ, గజ్జల్లో బిళ్ళ కింద కనిపిస్తాయి మనకు.

పరీక్షల రోజుల్లో జ్వరాలు

కొందరు మాటిమాటికీ జ్వరం జలుబుల్తో బాధపడుతుంటే కొందరు జ్వరం, జలుబులాంటి ఇన్‌ఫెక్షన్స్ ఏమీ లేకుండా సదా ఆరోగ్యంగా ఉంటారు. మానసిక ఒత్తిళ్ళు ముఖ్య కారణమని చెప్పాలి. వీటితో నలిగిపోయే వాళ్ళు ఎక్కువగా జబ్బులబారిన పడుతుంటారు. మరో మాటలో చెప్పాలంటే మానసిక ఒత్తిడి మనిషిలోని రోగనిరోధక వ్యవస్థను బలహీన పరుస్తుంటుంది. ఇందుకు ఉదాహరణగా పరీక్షల రోజుల్లో వచ్చే జ్వరాల్ని చెప్పవచ్చు. పరీక్షలైపోయాక సెలవుల్ని గడిపి తిరిగివచ్చిన విద్యార్థుల రక్తాన్నీ, పరీక్షల రోజుల్లో అదే విద్యార్థుల రక్తాన్నీ పరీక్ష చేసి చూశారు. పరీక్షల రోజుల్లో రోగనిరోధక శక్తి బలహీనంగానూ, సెలవలయిపోయిన తర్వాతి రోజుల్లో బలీయంగానూ ఉన్నట్లు వెల్లడైంది. అంటే పరీక్షల తాలూకు మానసిక ఒత్తిడి వాళ్ళ రోగనిరోధక శక్తిని దెబ్బ తీస్తోందన్నమాట!

పరీక్షల్ని సీరియస్‌గా తీసుకునే విద్యార్థుల విషయంలోనే ఈ మానసిక ఒత్తిడి అధికంగా వుండి ఏదో ఒక జ్వరం సోకుతుంటుంది. పరీక్షల్ని లెక్కచేయని, చదువుపట్ల ధ్యాస అంతగా లేని వాళ్ళలో పరీక్షల తాలూకు మానసిక ఒత్తిడి అంతగా వుండక వాళ్ళ ఆరోగ్యాల పరీక్షల రోజుల్లో కూడా సక్రమంగానే ఉంటాయి.

సున్నితమైన స్వభావులు.. అంటే ఒత్తిళ్ళకు తేలికగా లొంగిపోయే వాళ్ళను జలుబు జ్వరాలు ఎప్పుడు పడితే అప్పుడు తేలికగా పీడిస్తుండటాన్ని మనం చూస్తూనే వుంటాము.

మూడ్స్ ప్రభావం

రోగనిరోధక వ్యవస్థమీద మన మూడ్స్ ప్రభావం కూడా చెప్పుకోదగ్గ రీతిలోనే వుంటుంది.

ఎప్పుడూ కోపంతో చిరాకుగా వుండేవారు మాటిమాటికి జ్వరం, జలుబు బారిన పడుతుంటారు. అలాగే టెన్షన్ పడే వాళ్ళు కూడా. ఎప్పుడూ ఉల్లాసంగా వుండేవాళ్ళు, పాజిటివ్‌గా స్పందించే వాళ్ళు, ప్రతి విషయాన్ని తేలికగా తీసుకునేవాళ్ళు చీదటమనేది ఎరగకుండా ఆరోగ్యంగా వుంటారు. అదే విధంగా డిప్రెషన్‌తో వుండే వాళ్ళు గుండె జబ్బులకు లోనవుతారు.

రిలాక్సేషన్

మానసిక ఒత్తిళ్ళను అధిగమించటానికి ఎక్సర్‌సైజుల్ని చేయటం ఒక పద్ధతి అయితే మనస్సుకు ప్రశాంత పరచే రిలాక్సేషన్ పద్ధతులను పాటించటం మరో పద్ధతి. రిలాక్సేషన్... ముఖ్యంగా రోగాల్ని జయించే స్థైర్యాన్ని అందిస్తుంది. మనకు, ఉబ్బసం, డయాబెటిస్, అలర్జీలు మొదలైన వాటినుంచి తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది.

మెడిటేషన్ దాకా కూడా పోవాల్సిన పనిలేదు. విశ్రాంతిగా టీవీ ముందు కూర్చుని కామెడీ సినిమాలు చూస్తూ హాయిగా నవ్వుకోవటం కూడా రోగనిరోధక శక్తి పెంపొందించటానికి ఉపకరిస్తుంది.

జబ్బు నుంచి త్వరగా కోలుకోవటానికి నవ్వు ఎంతగానో దోహదపడుతుందని పరిశీలనలు చెబుతున్నాయి.

నిరాశావాదుల కంటే ఆశాజీవులు సర్జరీ నుంచి త్వరగా కోలుకుంటారు. పేషెంట్ నవ్వటం మొదలవ్వగానే కోలుకునే మార్గంలో పడినట్లు సైకోథెరపిస్టులు అర్థం చేసుకుంటారు.

ఇబ్బందల్లా ఎక్కడంటే ఒత్తిళ్ళకు లోనుకాగానే మనిషి జీవనశైలిలో క్రమబద్ధత లోపిస్తుంది. ఉదాహరణకు ఎక్సర్‌సైజులు చేయటాన్ని మానేస్తారు. స్నేహితులు, కుటుంబ సభ్యులతో మానసికంగా ఎడంగా వుండటాన్ని ప్రారంభిస్తారు. సరదాలకు, కాలక్షేపానికి తిలోదకాలిస్తారు. కాఫీ, టీ, సిగరెట్లు, తీపి పదార్థాలు, ఆల్కహాల్ మొదలైన వాటిని అధికంగా ఆశ్రయిస్తారు. ఇవన్నీ రోగనిరోధక శక్తిని బలహీన పరిచేవే!

పోషకాహారం

రోగాలు రాకుండా ఉండటానికి, అంటే రోగనిరోధక వ్యవస్థ పటిష్టపడటానికి అన్నింటిలోకి శక్తివంతమైన ఆయుధం సరైన పోషకాహారాన్ని తీసుకోవటం!

సరైన ఆహారాన్ని తీసుకోకపోవటం వల్ల రకరకాల జబ్బులు మన శరీరాన్ని లొంగదీసుకుంటాయి. గుండె జబ్బులు, పక్షవాతం, బ్రెస్ట్ క్యాన్సర్, పేగుల క్యాన్సరు, దంతక్షయం, డయాబెటిస్, మలబద్ధకం, మొదలైనవన్నీ... అయితే పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల నిజంగా రోగనిరోధక వ్యవస్థ బలపడుతుందా?

పోషకాహార లోపం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందన్నది మాత్రం ఖచ్చితంగా నిజం!

హేతుబద్ధమైన రీతిలో ప్రోటీన్లను తీసుకోవటం అవసరమే గాని దానికి విటమిన్లు, మినరల్స్ కలిపినంత మాత్రాన రోగనిరోధక శక్తి హెచ్చుతుందనుకోవటం మాత్రం సందేహమే అంటున్నారు ఆక్స్‌ఫర్డ్‌లోని జాన్ రాడ్‌క్లిఫ్ హాస్పిటల్‌కి చెందిన కన్సల్‌టెంట్ ఇమ్యునాలజిస్ట్ డాక్టర్ గ్రాహం బర్డ్. అయితే గుండె జబ్బులు, క్యాన్సర్ నుంచి కాపాడుకోవటానికి 'సి, ఇ' విటమిన్లను తీసుకోవటం చాలా ముఖ్యమన్నది మాత్రం అందరూ వొప్పుకుంటారు.

బలమైన రోగనిరోధక వ్యవస్థకు కొన్ని ఖనిజ లవణాలు కూడా అవసరమే. ✻

సీరియల్

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

జరిగిన కథ

స్టాండింగ్ బేర్ నాయకత్వంలోని పోంకాలను ఇండియన్ టెరిటరీకే పరిమితం చేయాలని బిగ్ ఐస్ షెర్జ్ ప్రయత్నించాధు. చివరికి, మార్చి నెలలో నెబ్రాస్కాలోని ఓమహాలో ఉన్న త్రీస్టార్ క్రూక్‌కు ఒక సందేశం పంపించాడు. దాని సారాంశం "రిజర్వేషన్లలో లేని ఇండియన్లందరినీ తక్షణమే అరెస్టు చేయడానికి అదనపు బలాలు కావాలి. వార్ డిపార్ట్‌మెంటుకు టెలిగ్రాం పంపి, సైనికుల కోసం అభ్యర్థించండి". క్రూక్ వ్యూహం కూడా అదే. వెంటనే ఓమహాకు తన దళాల్లో ఒక దాన్ని పంపించాడు. స్టాండింగ్‌బేర్‌ను ఇతర పోంకాలను అరెస్టుచేసి ఫోర్టు ఓమహాకు తీసుకొచ్చి జైల్లో పెట్టారు.

అమెరికన్ డేగ

59వ భాగం

వాళ్లను ఇండియన్ టెరిటరీకి తరలించకుండా తను శాయశక్తులా ప్రయత్నిస్తానని స్టాండింగ్ బేర్‌కు వాగ్దానం చేశాడు త్రీస్టార్స్ క్రూక్. ప్రజాభిప్రాయాల సేకరణకు పత్రికల అవసరం ఎంతైనా ఉంటుంది. తన వాదనను సమర్థించమని ఓమహా వార్తా పత్రిక సంపాదకుడు థామస్ హెన్రీ టిబుల్స్‌ను అర్థించాడు.

ఎలాగైనా పోంకాలకు న్యాయం చేయాలని నిర్ణయించుకున్న టిబుల్స్ రోజుకో 'స్టోరీ' ప్రచురించాడు. ఆ నగరంలో, రాష్ట్రంలో టెలిగ్రాఫ్ ద్వారా దేశమంతటా "ఇండియన్ టెరిటరీ గురించి ప్రచురించడం జరిగింది. పోంకాలను తక్షణమే విడుదల చేయాలని ఓమహా చర్చి అధికారులు, సెక్రటరీ షెర్జ్‌కు అప్పీలు చేశారు. ఒక ఓమహా లాయరు జాన్ ఎల్‌వెబ్‌స్టర్ పోంకాల తరఫున కోర్టులో కేసు దాఖలు చేశాడు. యూనియన్ పసిఫిక్ రెయిల్‌రోడ్‌కు చెందిన చీఫ్ అటార్నీ ఆండ్రూ పాపుల్‌టన్ కూడా వెబ్‌స్టర్‌ను సమర్థించాడు.

త్వరలో అనేకమంది లాయర్లు ఒక గ్రూపుగా ఏర్పడి పోంకాల కేసు వాదించాడు. కానీ ఏ క్షణంలోనైనా ప్రభుత్వం జనరల్ క్రూక్ మీద ఒత్తిడి పెంచి పోంకాలను తరలించమని ఆజ్ఞలు జారీ చేయవచ్చు. న్యాయవ్యవస్థ సహాయంతో వాషింగ్టన్‌ను కట్టడి చేయాలనుకుని, జడ్జి ఎల్మర్ ఎస్.డండీ సలహా కోరారు.

వాళ్లను ఇండియన్ టెరిటరీకి తరలించడం కూడా తన శాయశక్తులా ప్రయత్నిస్తానని స్టాండింగ్ బేర్‌కు వాగ్దానం చేశాడు త్రీస్టార్స్ క్రూక్. ప్రజాభిప్రాయ సేకరణకు పత్రికల అవసరం ఎంతైనా వుంటుంది. తన వాదనను సమర్థించమని ఓమహా వార్త పత్రికా సంపాదకుడు థామస్ హెన్రీ టిబుల్స్‌ను అర్థించాడు.

ఎలాగైనా పోంకాలకు న్యాయం చెయ్యాలని నిర్ణయించుకున్న టిబుల్స్ రోజుకో స్టోరీ ప్రచురించాడు. ఆ నగరంలో రాష్ట్రంలో, టెలిగ్రాఫ్ ద్వారా దేశమంతటా ఇండియన్ టెరిటరీ గురించి ప్రచారం జరిగింది. పోంకాలను తక్షణమే విడుదల చెయ్యాలని ఓమహా చర్చి అధికారులు, సెక్రటరీ షర్జ్‌కు అప్పీల్ చేశారు. ఒక ఓమహా లాయర్ జాన్ ఎల్. వెబ్‌స్టర్ పోంకాల తరపున కోర్టులో కేసు దాఖలు చేశాడు. యూనియన్ పసిఫిక్ రెయిల్‌రోడ్‌కు చెందిన చీఫ్ అటార్నీ ఆండ్రూ పాపుల్‌టన్ కూడా వెల్‌స్టర్‌ను సమర్థించాడు.

త్వరలో అనేక మంది లాయర్లు ఒక గ్రూపుగా ఏర్పడి పోంకాల కేసు వాదించారు. కానీ ఏ క్షణంలోనైనా ప్రభుత్వం జనరల్ క్రూక్ మీద ఒత్తిడి పెంచి పోంకాలను తరలించమని ఆజ్ఞలు జారీ చేయవచ్చు. న్యాయవ్యవస్థ సహాయంతో వాషింగ్టన్‌ను కట్టడి చేయాలనుకొని, జడ్జి ఎల్మర్ ఎస్.డండీ సలహా కోరారు.

రహస్య సమాలోచనల తర్వాత, జడ్జి ఎల్మర్ ఎస్.డండీ ఒక హేబియస్ కార్పస్ జారీ చేసి, పోంకాలను తన కోర్టులో ప్రవేశపెట్టాలని ఆదేశించాడు. వాళ్లనెందుకు అరెస్టు చేశారు? ఆ క్రమంలో అధికార దుర్వినియోగం జరిగిందా? వగైరా విషయాల గురించి విచారణ చెయ్యాలన్నాడు (ఈ వ్యూహం రచించడంలో క్రూక్‌కు కూడా భాగమున్నది). సహజంగానే వాషింగ్టన్‌కు చేరిందీ విషయం. అక్కడి నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఒక అటార్నీ చట్ట ప్రకారం పోంకాలు 'వ్యక్తులు' కారు. అని వాదించాడు.

ఆనాటి, అత్యంత ప్రముఖమైన పౌరహక్కుల కేసు విచారణ అలా స్టాండింగ్ బేర్ వర్సెస్ క్రూక్ పేరిట 1879 ఏప్రిల్ 18 నాడు ప్రారంభమైంది. పోంకాల తరపున కేసు చేపట్టిన వెబ్‌స్టర్, పాపుల్‌పిన్‌లు తెల్లవాళ్ల హక్కులన్నీ ఇండియన్లకు కూడా వర్తించాలి' అని వాదించాడు. ప్రభుత్వ లాయర్, ట్రైబల్ చట్టాన్ని ఉదహరించి, స్టాండింగ్ బేర్ ఇతర యిండియన్లు దానికి లోబడి నడుచుకోవాలన్నాడు. తను ట్రైబల్‌గా వుండదలచుకోవడం లేదని స్టాండింగ్ బేర్ అఫిడవిట్‌ను సమర్పిస్తాడు. ఈ క్షణం నుంచీ అతను ఇతర తెల్లవాళ్లలాగానే అమెరికన్ చట్ట పరిధిలోకి వస్తాడన్నారు వెబ్‌స్టర్, పాపుల్‌కాటన్.

చివరిగా, తన అనుచరుల తరపున స్టాండింగ్ బేర్‌ను మాట్లాడమన్నాడు జడ్జి. 'ఇలా, సైనికులు, ఆఫీసర్ల మధ్య బతకడం నాకిష్టంలేదు. నా ప్రాంతానికి వెళ్లిపోతాను. నా తెగను రక్షించుకుంటాను. సోదరులారా! ఈ కోర్టులో మాట్లాడమంటే నాకు మంటల మధ్య నిల్చున్నట్లుగా వుంది. మా జాతి అంతమైపోతున్నది. మా ప్రయిరీ మైదానాలు, అడవులు, నదులు, కొండలు మాక్కావాలి. అక్కడ మాత్రమే మేం బతకగలం. మీకు మా పట్ల జాలి కలగజెయ్యాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మీ భూమి ఎవరైనా అన్యాయంగా ఆక్రమించుకుంటే మీరు ప్రతిఘటించరా? అప్పుడు అందరూ మిమ్మల్ని సమర్థిస్తారు కూడాను. మరి మా భూమి కాజేసిన మిమ్మల్ని మేం ఎదిరించడం నేరమెలా అవుతుంది! మా మీద పిసరంత సానుభూతి కూడా లేదా మీకు?"

హేబియస్ కార్పస్ చట్ట పరిధిలో ఇండియన్ కూడా ఒక పౌరుడే అని తన తీర్పు ప్రకటించాడు జడ్జీ డండీ. అందువలన, వాళ్లను బలవంతంగా ఒక చోటి నుంచి మరో చోటికి తరలించడం, వాళ్ల ఇష్టానికి వ్యతిరేకంగా రిజర్వేషన్లలో వుంచడం వగైరా చట్ట వ్యతిరేక

చర్యలే.

వాళ్ల పరిస్థితి చూసి ఎవరికైనా గుండె కరుగుతుంది మరి. అంతటి శాంతి ప్రియులను నేను చూడలేదు. అలాంటి వాళ్లను ఇండియన్ టెరిటరీకి తరలించడమంటే జైల్లో పెట్టడమన్నమాటే. ఏం నేరం చేశారని వాళ్లకీ శిక్ష? అంటూ జడ్జిమెంటులో తన అభిప్రాయం పొందుపరిచారు.

విచారణ తర్వాత, స్టాండింగ్ బేర్, ఇతర పోంకాలనూ విడుదల చేసినప్పుడు కిక్కిరిసిన కోర్టు రూం హర్షధ్వానాలతో మార్మోగింది. స్టాండింగ్ బేర్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపాడు జనరల్ క్రూక్.

ప్రభుత్వ లాయరు పైకోర్టుకు అప్పీల్ చేద్దామనుకున్నాడు గాని, జడ్జిమెంట్ పూర్తిపాఠం చదివిన తర్వాత ఆ ప్రయత్నం విరమించుకున్నాడు (ఒక ప్రజాస్వామ్యవాది మానవ హక్కుల గురించి చేసిన ఒక గొప్ప ప్రకటనగా అది అమెరికన్ చరిత్రలో విద్యార్థులకు సుపరిచితమే!) నియోబ్రారా ముఖద్వారం వద్ద కొన్ని వందల ఎకరాల భూమిని స్టాండింగ్ బేర్ బృందానికి కేటాయించి అమెరికన్ ప్రభుత్వం తన పరువు కాపాడుకుంది.

ఇండియన్ టెరిటరీలో మగ్గుతున్న 530 మంది పోంకాలు, ఈ అద్భుతం గురించి విని తమవాళ్లను చేరుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. కానీ ఇండియన్ బ్యూరో, వాళ్ల విడుదలకు నిరాకరించింది. ఇండియన్ల గురించిన నిర్ణయాలన్నీ వాషింగ్టన్ మాత్రమే తీసుకుంటుందనీ, స్థానిక అధికారులకు ఏ రకమైన విచక్షణాధికారాలూ లేవని ఒక ప్రకటన కూడా వెలువడింది. జడ్జి డండీ తీర్పు రిజర్వేషన్ విధానానికి ఒక ముప్పుగా మారే ప్రమాదముందని గ్రహించారు రాజకీయనాయకులూ, బ్యూరోక్రాట్లూ. చవకబారు విస్కీ, కుళ్లిన మాంసం, చిరిగిన బ్లాంకెట్లు రిజర్వేషన్లలో వుండకుండా, ఇతర అమెరికన్ పౌరుల్లాగే స్వేచ్ఛగా తిరిగితే మిలిటరీ పొలిటికల్ రిజర్వేషన్ కాంప్లెక్స్ బలహీనపడుతుంది.

ఇండియన్ టెరిటరీలో పోంకాలకు సమస్యలున్నాయని అంగీకరిస్తూనే వాళ్ల విడుదలను వ్యతిరేకించాడు బిగ్ ఐస్ షర్జ్. వాళ్లు అమెరికన్ పౌరులు కావడం తెల్లవాళ్లకు సుతరామూ ఇష్టంలేదు.

మరో అధికారి, విలియం హెచ్ వైట్ మాన్ (పోంకా ఏజెన్సీ ఇంచార్జి) స్టాండింగ్ బేర్ లాంటి వాళ్లు ఇండియన్ తెగలకే ద్రోహం చేశారని ఆరోపించాడు. తను ఎన్నో కష్టనష్టాలకోర్చి వాళ్ల సంక్షేమం కోసం ప్రయత్నిస్తే పోంకాలు దుర్వ్యసనాలకు అలవాటు పడుతున్నారని పైవాళ్లకో "రిపోర్టు పంపాడు (టెరిటరీలో పరిస్థితులు దిగజారినప్పుడు బిగ్ స్నేక్ ఒకసారి అతణ్ణి నిలదీశాడు. అదీ కారణం).

స్టాండింగ్ బేర్ సోదరుడే బిగ్ స్నేక్. ఇతను మహాకాయుడు.

భారీ శరీరం ఉన్న అందర్లాగే అతడు శాంతస్వభావుడే (పోంకాలు అతడికి పెట్టిన పేరు 'పీస్ మేకర్'). కానీ తెల్లని వాళ్లు, వైట్ ఈగిల్‌ను అవమానించడం చూసి కోపం పట్టలేక కలుగజేసుకున్నారు. పోంకా తెగకు విముక్తి సాధించి పెట్టిన స్టాండింగ్ బేర్ సోదరుడు అలా చేయడంలో అసహజమేమీ కనిపించదు.

ఏమైతేనేం, అది బిగ్‌స్నేక్ ఓడిన తొలి న్యాయపోరాటం. ఆతర్వాత, మళ్లీ అతడికిలాంటి అవకాశం కూడా రాలేదు. 'కార్న్ ఈజ్ ఇన్ సిల్క్ మూన్' సీజన్‌లో అతణ్ణి ఏజెన్సీకి తరలించాడు. త్వరలో ఈ తుంటరిని 'ఫినిష్' చేయమని పై నుంచి సంకేతాలు వచ్చాయి. శిక్షలు వేయాలంటే తదనుగుణంగా కేసు తర్వాత చేయాలి. 'బిగ్‌స్నేక్ మూలంగా ఇతర ఇండియన్లు కూడా శాసనోల్లంఘనకు పాల్పడుతున్నారని' రిపోర్టు పంపాడు వైట్‌మాన్. చీటికీ మాటికీ అతణ్ణి అవమానించి, తిట్టి, చంపుతామని బెదిరించారు గార్డులు. 'వీడికి ఫోర్ట్ రెనోలో జీవితఖైదువేద్దాం' అని కమిషనర్ ఆఫ్ ఇండియన్ అఫైయిర్స్ అనుమతి కూడా కోరాడు ఏజెంట్.

కథా నిలయం

ఒకసారి, తన సోదరుణ్ణి కలుసుకోవటానికి వెళతానన్నాడు బిగ్ స్నేక్. వైట్ మాన్ అనుమతి నిరాకరించాడు. కనీసం షెయెనీ రిజర్వేషన్ కన్నా పోవాలి. బయల్దేరే రాజు బిగ్‌స్నేక్ వెంట మరో ముప్పై మంది అనుచరులున్నారు. వంద మైళ్లు నడవాలి. ఇండియన్లు కూడా అమెరికన్ పౌరులేనని చెప్పాడు జడ్జి. ఆ తీర్పు ఎంత వరకూ అమలు అవుతున్నదో చూడాలని వాళ్ల ప్రయత్నం.

వైట్‌మాన్ ఒక కరుడుగట్టిన బ్యూరోక్రాట్. నిబంధనలను తు.చ. తప్పకుండా అమలు చేయటమే తన డ్యూటీ అనుకుంటాడు. 1879, మే 21 నాడు, ఈ వుల్లంఘన (షెయెనీ రిజర్వేషన్‌కు బిగ్ స్నేక్ ప్రయాణం) గురించి కమిషనర్ ఆఫ్ ఇండియన్ అఫైయిర్స్‌కు టెలిగ్రాఫ్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఆదేశాలిస్తే వాళ్లను వెంటనే అరెస్టు చేసి ఫోర్ట్ రెనోలో బంధిస్తాడు. స్టాండింగ్ బేర్ విషయంలో ఇటీవల ఇచ్చిన కోర్టు తీర్పులో తెల్లవాళ్ల హక్కులకు, అధికారాలకే భంగం వాటిల్లేటట్లుంది.

బిగ్ ఐస్ షర్జ్ అభిప్రాయం కూడా అదే. కానీ మరోసారి కోర్టులు అడ్డుపడే ప్రమాదమూ లేకపోలేదు. అందువల్ల, వీలైనంత త్వరగా బిగ్‌స్నేక్, ఇతర ద్రోహులను పోంకా రిజర్వేషన్‌కు తరలించమని జనరల్ షెర్మాన్‌కు అర్జీ పెట్టుకున్నాడు.

మరసటి రోజే, మే22 నాడు షెర్మాన్ నుంచి జవాబు వచ్చింది. 'ఫోర్ట్ రెనోలో బందీలుగా ఉన్న పోంకాలను ఏజెన్సీకి తక్షణమే తరలించమని గౌరవనీయ సెక్రటరీ ఆఫ్ ఇంటీరియర్ అభిలషిస్తున్నాడు. అంతేకాదు, నెబ్రాస్కా కోర్టులో హెబియస్ కేసు సందర్భంగా ఇచ్చిన తీర్పు మరెవ్వరికీ వర్తించదని కూడా ఇందుమూలంగా తెలియజేయడమైనది' షెర్మాన్ లాంటి దురహంకారులు వున్నంతకాలం, ఎంతమంది జడ్జీలు ఎన్ని తీర్పులు ఇచ్చినా అమలుకావు!

చివరికి, అక్టోబరు 25 నాడు, షెర్మాన్ అంగీకారంతో బిగ్‌స్నేక్‌ను అరెస్టు చేయటానికి నిర్ణయం తీసుకున్నాడు వైట్‌మాన్. అందుకోసం, అయిదురోజుల తర్వాత లెఫ్టినెంట్ స్టాంటన్ ఎ.మేసన్ మరో 13మంది సైనికులు ఏజెన్సీకి వచ్చారు.

తాము చేసిన కూలి పనికి, డబ్బు కోసం వైట్‌మాన్ ఆఫీసుకు వస్తారు పోంకాలు. అందులో బిగ్‌స్నేక్ కూడా ఉంటాడు. అప్పుడు, అరెస్టు చేయాలి.

అక్టోబరు 31నాడు, మధ్యాహ్నం వైట్‌మాన్ వద్దకొచ్చిన బిగ్‌స్నేక్‌కు అభివాదం చేసి కుర్చీలో కూర్చోబెట్టారు అధికార్లు. ఆ తర్వాత, మేసన్, మరోఎనిమిది మంది అతణ్ణి చుట్టుముట్టి అరెస్టు చేస్తున్నట్టుగా ప్రకటించారు. కారణం చెప్పండన్నాడు బిగ్‌స్నేక్. ఈ సారి జవాబు చెప్పటం వైట్‌మాన్ వంతు. 'అతడివల్ల ప్రాణభయం వుంది'. బిగ్‌స్నేక్‌కీ డ్రామా అర్థం కాలేదు. తనెవర్నీ చంపటానికి రాలేదే! పోస్ట్ ట్రేడర్ జె.ఎస్.షెర్‌బర్న్ కథనం ప్రకారం, బిగ్‌స్నేక్ కప్పుకున్న శాలువా తీసి తన దగ్గర ఆయుధాల్లేవని చెప్పాడు.

ఆనాటి సంఘటన గురించి హెయిరీ బేర్ స్టేట్‌మెంట్ ఇలాగుంది. 'ఆఫీసర్, బిగ్‌స్నేక్‌ను వెంట రమ్మన్నాడు. కానీ తనే నేరమూ చేయలేదని వారించాడు బిగ్‌స్నేక్. ఎవర్నీ చంపలేదు. గుర్రాలు దొంగిలించలేదు. 'ఇద్దరు తెల్లవాళ్ల మీద హత్యాయత్నం చేశావని ఆరోపించి వెంటరమ్మన్నాడు ఏజెంట్. చావనైనా చస్తా[illegible] కదలనన్నాడు బిగ్‌స్నేక్. నేరం చేయకపోతే ఎవరూ అరెస్టు చేయరు. వెళ్లమని బిగ్ స్నేక్‌కు నేను నచ్చజెప్పటానికి ప్రయత్నించాను. అనవసరంగా ప్రాణాల మీదకి తెచ్చుకోవటమెందుకు? భార్యాపిల్లలు ఉన్నారు. వాళ్లకోసమైనా ఆఫీసర్లు చెప్పినట్టు వినాలి.

ఇంకా వుంది....

డా॥ జె.పి. వైద్య

హుందాతనం నిండిన నటి వహీదా రెహమాన్

దక్షిణాది నుంచి ఉత్తరాది బాలీవుడ్‌ను ఏలిన అందాల నాయికలు ఎందలో వున్నారు. కానీ నేటికీ డిగ్నిఫైడ్ అనే ట్రేడ్ మార్క్‌తో వెలుగుతున్నవాళ్లు ఇద్దరే ఇద్దరు. హేమమాలిని-వహీదా రెహమాన్!

'హేమ' ధర్మేంద్రను పెళ్లి చేసుకోవడం దుమారం లేపి వుండొచ్చు. కానీ నిన్న మొన్నటి బి.ఆర్.చోప్రా 'బాగ్‌బన్' దాకా డిగ్నిఫైడ్ హీరోయిన్ అనే ట్రేడ్‌మార్క్ హేమను ఆమె ప్రసన్నమైన నవ్వులా అంటిపెట్టుకొని వుండిపోయింది. 'వహీదా రెహమాన్' 'రంగ్ దే బసంతీ'లోని (2006) తల్లి పాత్ర కూడా ఎంతో పేరు తెచ్చిపెట్టిందామెకు.

అరవయ్యవ దశకంలో హిందీ సినీదునియాలో 'త్రిమూర్తుల' హవా చాలా జోరుగా సాగింది. వాళ్ల ప్రత్యేకత వారిదే. నీలికళ్ల అందాల భారతీయ చార్లీ చాప్లిన్ రూపంలో రాజ్‌కపూర్ హాస్యంతో మామూలు మనిషి జీవితాన్ని వెండితెర మీద చిత్రించడంలో కృతకృత్యుడయ్యాడు. ఆయనా, 'ట్రాజిడీ కింగ్' - దిలీప్ కుమార్ సమకాలికులు. సబ్ డ్యూడ్ నటనతో తన ప్రత్యేకమైన మేనరిజమ్స్‌తో 'దిలీప్' వెండితెరను ఏలాడు. త్రిమూర్తుల్లో ఒకరైన దేవానంద్ నేడు 80వ వడిలో వున్నా ఎవర్‌గ్రీన్ స్టార్ -స్టైలిష్ హీరో పేర వెలిగిపోతున్నాడింకా! ఆర్.కె.నారాయణ్ నవల 'గైడ్' నిర్మాణం రోజుల్లో దేవానంద్‌కు సినిమాను హిందీలోనూ, ఆంగ్లంలోనూ తీయాలన్న కోరిక పుట్టింది. ఉన్నఫళంగా అమెరికా వెళ్లి పర్ల్.యస్.బక్‌తో 'స్టోరీ సెషన్స్' -'డైలాగ్స్'-'భారతీయ సంస్కృతి' అని రోజుల తరబడి చర్చలు సాగించాడు.

'గైడ్'ను ఆరోజుల్లో 'ఆస్కార్ విన్నర్' అని కొనియాడారు. ఆస్కార్ అవార్డ్ రాకున్నా హిందీ 'గైడ్' ప్రపంచం మొత్తం మీద 'విజయ ఢంకా' మోగించింది. ఆంగ్లంలో 'గైడ్' చతికిలపడింది.

ఆర్.కె.నారాయణ్ 'గైడ్' విజయభేరి తర్వాత కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. స్వతహాగా సౌమ్యుడైన దేవానంద్ ఆఖర్న ఖండిస్తూ [illegible]ప్పేశాడు. ఆరోజుల్లో సినీ పత్రికలన్నీ 'ఆర్.కె.నారాయణ్ ప్రశ్నలకు దేవానంద్ కరాఖండి జవాబులు' ముచ్చట్లతోనే నిండిపోయేవి.

ఆఖర్న 'గైడ్' హీరోయిన్ వహీదా రెహమాన్ దేవానంద్‌ను సమర్థిస్తూ పత్రికా ముఖంగా జవాబివ్వవలసి వచ్చింది.

వహీదా రెహమాన్ మన తెలుగింటి ఆడపడుచు. హిందీలో తారాస్థాయికి చేరకముందు 'రోజులు మారాయి' లో 'ఏరువాక సాగారో రన్నో చిన్నన్నా...నీ కష్టమంతా తీరేనురో రన్నో చిన్నన్నా'తో తెలుగువాళ్ల గుండెల్లో బందీ అయిన తెలుగు కొమ్మ. తెలుగులో 'రోజులు మారాయి' -'జయసింహ' దాదాపు ఒకే సంవత్సరంలో వెలిగిపోయాయి. అవన్నీ 1955 నాటి ముచ్చట్లు. గురుదత్ హైదరాబాద్‌లోని ఒక సినిమా ఫంక్షన్‌లో 'వహీదా'ను చూసి ముచ్చట పడిపోయాడు.

'హిందీ సినిమా మే కామ్‌. కరోగీ' అని మెల్లగా అడిగాడు.

వహీదా అంతే ముద్దు ముద్దుగా సమాధానంగా తల ఊపారు. వాళ్ల 'సిఐడి' సినిమాలో ఆమెది వ్యాంప్ రోల్. రాజ్ ఖోస్లా దర్శకుడు. 'సి.ఐ.డి' లోని 'లేకే పహలా పహలా ప్యార్...భర్‌కే ఆంఖోమే ఖుమార్... జాదూ నగరీ సే ఆయా ...హై కోయీ జాదూగర్' గీతం నేటికీ హాంటింగ్ మెలోడీనే. 'సి.ఐ.డి' ని దేశమంతా ఆదరించింది. ఆ తర్వాత 1957లో వచ్చింది గురుదత్ 'ప్యాసా'.

'ప్యాసా' చరిత్ర సృష్టించింది.



'తీస్రా' చిత్రంలో రాజ్‌కపూర్‌తో

నేటికీ గురుదత్ సినిమాలను 'పాఠ్యపుస్తకాలు'గా స్వీకరిస్తారు సినిమావాళ్లు. 'ప్యాసా' లోని పాటలూ, సంగీతం జబర్‌దస్త్ హిట్.

అప్పుడే గురుదత్, వహీదా రెహమాన్ మధ్య కెమిస్ట్రీ చోటు చేసుకుంది.

'కాగజ్ కే ఫూల్' చతికిల పడడం 'గురుదత్'ను మానసికంగా ఎంతో కృంగదీసింది. సినీ జీవితంలో ... స్వంత ఇంట్లో సర్వత్రా అశాంతి చూసి గురుదత్ తన జీవితాన్ని అర్థాంతరంగా బలితీసుకున్నాడు.

1964లో గురుదత్ 'మత్తులో నిద్రమాత్రలు సేవించి' జీవితాన్ని చాలించే ముందు 60లో 'చౌదవీ కా చాంద్'-'సాహిబ్ బీబీ ఔర్ గులామ్' (62) నేటికీ విజ్యువల్ మాస్టర్ పీసెస్. కానీ విధి లిఖితం వేరేలా రాసిపెట్టి వుంది ఆనాడు. మనం ఆ 'ప్యార్ ఎపిసోడ్'ను పక్కకు తోసేసి 'గైడ్'లోని వహీదా రెహమాన్ గురించి ముచ్చటించుకుందాం. దక్షిణాది నుంచి ఉత్తరాది బాలీవుడ్‌ను ఏలిన అందాల నాయికలు ఎందరో వున్నారు.

కానీ నేటికీ డిగ్నిఫైడ్ అనే ట్రేడ్ మార్క్‌తో వెలుగుతున్నవాళ్లు ఇద్దరే ఇద్దరు. హేమమాలిని-వహీదా రెహమాన్!

'హేమ' ధర్మేంద్రను పెళ్లి చేసుకోవడం దుమారం లేపి వుండొచ్చు. కానీ నిన్న మొన్నటి బి.ఆర్.చోప్రా 'బాగ్‌బన్' దాకా డిగ్నిఫైడ్ హీరోయిన్ అనే ట్రేడ్‌మార్క్ హేమను ఆమె ప్రసన్నమైన నవ్వులా అంటిపెట్టుకొని వుండిపోయింది. 'వహీదా రెహమాన్' 'రంగ్ దే బసంతీ'లోని (2006) తల్లి పాత్ర కూడా ఎంతో పేరు తెచ్చిపెట్టిందామెకు.

'ప్యాసా' (57) లోని 'గులాబో', కాగజ్ కే ఫూల్ (59) లోని 'శాంతి', చౌదవీ కా చాంద్ (60) లోని 'జమీలా', సాహెబ్ బీబీ ఔర్ గులామ్ (62)లోని 'జబా', బీస్ సాల్ బాద్ (62) లోని 'రాధ' ...అన్నీ ఎంత ముద్దు ముద్దుగా వున్నా డిగ్నిఫైడ్ పాత్రలే!

ఇక్కడ 'బీస్ సాల్ బాద్' గురించి చిన్న ముచ్చట!

'బీస్ సాల్ బాద్' హేమంత్ కుమార్ చిత్రం. రహస్య రోమాంచిత చిత్రం అది. ఆ రోజుల్లో లతా మంగేష్కర్ బాగా జబ్బు పడి, తన గొంతు పోయిందేమో? ఎలా? అని తీవ్రంగా మనస్తాపం చెందింది. హేమంతకుమార్ ఆమె పాటలకోసం చాలా రోజులు ఓపిగ్గా ఆగాడు. లతా బాధ లతది. 'సరే! వూరికే రిహార్సల్స్ చేసుకుందాం రండి' అని పిలిచాడాయన. లత పాట పాడింది. కానీ మనసులో సవాలక్ష అనుమానాలు పెనుభూతాలై భయపెడ్తూనే వున్నాయి.

అలా రిహార్సల్‌గా పాడిన పాటనే ఏకంగా రికార్డ్ చేసి లతకు విన్పించాడు హేమంత్‌దా! నమ్మలేక, ఆనందంతో కళ్లనిండా నీళ్లు పొంగాయి లతకు!

ఈ ముచ్చట తెలియని మనం పాటను ఎంతగానో ఆదరించాం. అక్కున చేర్చుకున్నాం. పెద్దోళ్లు అవార్డ్స్, రివార్డ్స్ ఇచ్చి సత్కరించారు కూడా!

అలా చరిత్రలో నిల్చిపోయిన లతా అమరగీతం 'కహీ దీప్ జలే...కహి దిల్' వహీదాకు 'బీస్ సాల్ బాద్' పేరు ప్రఖ్యాతులు సంపాదించిపెట్టింది.

అలాంటి రోమాంచిత చిత్రం 'కోహ్రా' 1964లో వచ్చింది.



'గైడ్' చిత్రంలో దేవానంద్‌తో

అందులో ఆవిడ పాత్ర పేరు రాజేశ్వరి.

'తీస్రీ కసమ్' (66) లో హీరా బాయి, 'దిల్ దియా దర్ద్ లియా' (66) లో రూపా, 'రామ్ ఔర్ శ్యామ్' (67)లో దిలీప్ కుమార్ ద్విపాత్రాభినయంలో ముంతాజ్‌తో పాటు వహీదా మరో హీరోయిన్.

'నీల్ కమల్' (68) లో రాజకుమారి, 'ఖామోషీ' (69)లో నర్స్ రాధ, దేవానంద్ 'ప్రేమ్ పూజారి' (70)లో సుమన్ మెహ్రా, సునీల్ దత్ ఎడారి చిత్రం 'రేష్మా ఔర్ షేరా' (71) లోని రేష్మా, 'కభీ కభీ'లో (76) అంజలి, యాంగ్రీ యంగ్‌మ్యాన్ 'బిగ్ బి' -అమితాబ్ బచన్ తల్లిగా 'త్రిశూల్' (78) తర్వాత చాలా చిత్రాల్లో వహీదా డిగ్నిఫైడ్ తల్లి పాత్రలో విజయవిహారం చేసింది. 'మషాల్ (84), చాందినీ (89), లమ్హే (91), వాటర్ (2005), మైనే గాంధీకో నహీ మారా (2005), 15 పార్క్ ఎవెన్యూ (2005), రంగ్ దే బసంతి' (2006)లో వహీదా పాత్రలు రసికులను బాగా ఆకట్టుకున్నాయి.

తల్లి పాత్రల్లోనూ డిగ్నిటీ వీడని వహీదా 'గైడ్' రోజుల్లో తెగ కంగారుపడి పోయింది. చిత్రం నిడివి ఎక్కువైందని 'దేవానంద్' కత్తెర తీసుకొని ఎడిటింగ్ రూమ్‌లో హడావిడి చేస్తున్నాడు. ఆరోజుల్లో 'త్రిమూర్తులు'కూ సెల్ఫ్ ప్రొజెక్టింగ్ అలవాటు ఎక్కువగా వుండేది. తను కష్టపడి చేసిన నృత్యాలు దేవానంద్ కత్తెరకు బలి అయిపోతామేమో అని కంగారు పడ్తూ భయపడ్తూనే ఫోన్ చేశారావిడ.

'నా నృత్యాలు కత్తిరిస్తారా దేవ్ సాబ్' అని.

'నో' ... 'నెవర్'...అని దేవ్ సాబ్ కత్తెర పక్కన పారేశారు. నమ్మకం లేకపోతే మళ్లీ వెళ్లి చూడండి 'గైడ్'ను ! 'కాంటోంసే ఖీంచ్ కే' నుంచి 'పియా తోసే' దాకా డిగ్నిఫైడ్ గానే వెలిగిందా లేదా వహీదా రెహమాన్ అనే విషయం మీరే ఒప్పుకుంటారు. తల వంచి ఒప్పుకుంటారు -'ఔ! భైసాబ్ ! లావే బెస్ట్' అంటారు



చిట్టెలుక విశేషాలు!

చిట్టెలుకలకు గట్టిగా వున్న బ్రెడ్డంటే చాలా ఇష్టం.
వాటి తోకలు శరీరం కంటే ఎక్కువ పొడవుంటాయి.
ఇవి పైకి పాకడానికి తోకలే సాయం చేస్తాయి.
ఇవి సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల వరకు జీవిస్తాయి.
బాగా ఎదిగిన చిట్టెలుక అర ఔన్సు నుంచి ఔన్సు బరువుంటుంది.

మీకు తెల్సా!

వీటిలో కొన్నిటికి శరీరం మీద వెంట్రుకలే వుండవు.

ఇవి బ్రహ్మాండంగా పైకి ఎక్కగలిగినా...అడవుల్లో మాత్రం కొన్ని చిట్టెలుకలు నేలమీదే వుండడానికి ఇష్టపడతాయి. అంతేకాకుండా అక్కడ నేలలో బొరియలు చేసుకుని నివసిస్తాయి. తమకు ఆహారం...నీళ్లు...దొరికే ప్రదేశాలకు మార్గాలు కూడా చేసుకుంటాయి.

వీటిలో కొన్ని భలే తెలివిగలవి. ఒక్కోసారి వెంటనే పారిపోలేక పోయినా ...భయపడినా ... చచ్చిపోయినట్టు చలనం లేకుండా వుండిపోతాయి.

ఈజిప్టులో కొన్ని రకాల రోగాలను నయం చేయడానికి ఉడికించిన చిట్టెలుకను ఉపయోగించేవారట.

ఇవి తమకు కావాల్సిన విటమిన్ 'సి'ని తామే తయారు చేసుకుంటాయి.

12 అడుగుల ఎత్తు నుంచి దూకినా వాటికి గాయాలవ్వవు.

ఇవి కొద్దిపాటి వెలుతురులోంచి కూడా బాగా చూడగలవు. ○

దారి కనిపెట్టండి చూద్దాం





రంగులు అద్దండే..

నేస్తాలూ...మేం ఒక వాక్యం చెప్తాం. అందులో వున్న పదాలన్నీ పైన బాక్సుల్లో వున్నాయి. సరిగ్గా ఆ పదాలకు మాత్రమే రంగులు అద్ది చూడండి. ఏం కనిపించిందో చెప్పండి.

COAL IS WASHED AND CRUSHED AFTER IT IS MINED TO MAKE IT CLEANER AND BETTER FOR BURNING.

కవల చేపలేవి?





కనిపించాడా!

హాయ్! ఇక్కడ మీకు ఎవరైనా కనిపించారా! లేదా! బాగా పరిశీలనగా చెప్పండి. ఏంటి రాళ్లు మాత్రమే కనిపించాయా! అర్రే.. చూడండి. ఈ రాళ్ల లోనే ఓ తాత తల వుంది. ఇప్పుడు కనిపించాడనుకుంటా...

నీళ్లల్లో తేలే గుడ్డు

హాయ్ పిడుగులూ! ఈ వారం మిమ్మల్లో ప్రశ్న అడుగుతామర్రా! కరెక్టుగా సమాధానం చెప్పాలి. మరి రెడీనా! ఇంతకీ కోడిగుడ్డు నీళ్లల్లో తేలుతుందా? మునుగుతుందా? అదేంటి ఆన్సర్ చెప్పకుండా అలా నవ్వుతారు? చెప్పండర్రా...! గుడ్డు మునుగుతుందా? మాకేంటి తేలుతుందనిపిస్తోంది. కాదా! మరి ఈ ప్రయోగం చూడండి.

కావాల్సిన వస్తువులు

మూడు గాజు గ్లాసులు, మూడు గుడ్లు, మూడు రూపాయి బిళ్లలు, మూడు బెండు ముక్కలు, ఉప్పు, నీళ్లు.

ఏం చేస్తారంటే...

ముందుగా మూడు గ్లాసులు తీసుకొని



మూడువంతులు నీళ్లు పోశాం. తర్వాత మూడు గ్లాసుల్లోను రూపాయి బిళ్లలు వేశాం. అవి ఏమయ్యాయి! గ్లాసు అడుక్కి వెళ్లిపోయాయి. అంటే మునిగాయన్నమాట. తర్వాత మెల్లగా కోడిగుడ్లు వదిలాం. అవీ... మునిగాయి. చివరిగా బెండు ముక్కలు వేశాం. అవి మాత్రం తేలాయి. ఇప్పుడు ఏం చేయాలంటే... గ్లాసులో వున్న వస్తువులన్నీ తేసేశాం. తర్వాత గ్లాసు నీళ్లలో రెండు స్పూన్ల ఉప్పు బాగా కలిపాం. ఆ తర్వాత....మళ్లీ నీళ్లల్లో రూపాయి బిళ్ల వేశాం. మునిగిపోయింది. మెల్లగా కోడిగుడ్డు వదిలాం. ఆశ్చర్యం అది తేలింది. తర్వాత బెండు ముక్క వేశాం. మామూలుగానే అదీ తేలింది. ఇప్పుడు మీకు ఓ అనుమానం వచ్చివుండాలే. ఇందాక నీళ్లల్లో మునిగిన గుడ్డు ఇప్పుడు నీళ్లల్లో ఎలా తేలింది అని! అదేనర్రా ఉప్పు మహిమ.

గ్లాసులో వున్న నీళ్లకంటే కోడిగుడ్డు సాంద్రత ఎక్కువ. అందుకే అది మునిగింది. కానీ ఉప్పు నీళ్లకు మాత్రం కోడిగుడ్డు కంటే సాంద్రత ఎక్కువ. అందుకని ఆ నీళ్లల్లో వేసిన గుడ్డు తేలింది. అయితే ఈ ప్రయోగం చేసేటప్పుడు ముఖ్యంగా ఉప్పు కలిపేటప్పుడు మీ నేస్తాలకు తెలియకూడని విషయం ఒకటుంది. వారిని మాటల్లో పెట్టి ఆ పని చేసేయాలి. అంతేకాక అప్పుడు 'అబ్రకదబ్ర...అబ్రకదబ్ర...అనడం మర్చిపోకండే..'. వచ్చేవారం మరో ప్రయోగంతో మీ ముందుంటాం. అందాకా టాటా.

అట్టమీది కథ

నాగసూరి వేణుగోపాల్

రెండక్షరాల పేరు. అయితేనేం పిల్లలకు పెద్దలకు ఎంతో ఇష్టమైనది. ఎవరైనా సరే తనను కళ్లార్పకుండా చూస్తుండాల్సిందే. ఇంతకీ ఈ ఉపోద్ఘాతం అంతా ఎవరి గురించనుకుంటున్నారు. టీవీ గురించండీ బాబూ! సీరియళ్లూ, సినిమాలు, ఆటలూ, పాటలూ, కార్టూన్ కార్యక్రమాలూ, వార్తలూ... ఇలా ఏవేవో 24 గంటలూ వస్తూనే వుంటాయి ఇందులో. అయితే ఇప్పటి టీవీ కార్యక్రమాలకూ గతంలో వచ్చిన టీవీ కారక్రమాలకూ బోలెడంత తేడా వుందంటే నమ్ముతారా! అవే మరి ఇవాళ మనం ముచ్చటించుకునే విషయాలు.

బుల్లితెర ఎంత మారిందీ!

టీవీ పెడితే చాలు! తన ప్రశ్నలకు జవాబులు చెబితే బొమ్మరిల్లు మీసొంతమని నటి సుహాసిని చెబుతుంటుంది. యువర్ టర్న్ స్టార్ట్స్ అంటూ ఝాన్సీ ప్రశ్నలు సంధిస్తుంటుంది. గోల్డ్ కోసం రష్ అవసరమంటూ ఉదయభాను హొయలు పోతూ ఊరిస్తుంటుంది. మహిళల్లో స్టార్ మీరంటూ సుమ అమాయకంగా రెచ్చగొడుతుంటుంది. ఇక పాటలు, ఆటలు అంటారా...! ఒకరు ఆట అంటే మరొకచోట సై అంటారు. ఉదయాన్నే స్వామీజీలు ప్రసంగాలు మొదలెడతారు. మరో చోట రాశిఫలాలు అంటే ఇంకో చోట జాతకఫలం అంటారు. అంతేకాదు తీర్థయాత్ర అంటూ పుణ్యక్షేత్రాలు చూపిస్తారు మరోచోట.

ఇదిలా వుంటే మగాడికి కడుపు వచ్చిందంటూ మరో చోట అరగంటా, గంటా చర్చలు సాగిస్తారు. మగాడి కడుపే కాదు పుట్టుమచ్చమీద కూడా అదే స్థాయిలో చర్చ సాగుతుంది.

ఇదిలా వుంటే... మరో చోట అందం పెంపొందించుకోమని అరచేతి (రిమోట్)లో వైకుంఠం చూపుతారు. నేరాలూ... ఘోరాలూ గురించి చెప్పకుండా వుంటేనే మంచిది. ఇక కాస్త పొద్దు దాటితే చానళ్లన్నీ సీరియళ్ల నిలయాలుగా మారిపోతాయి. అంతే మహిళలు కత్తులు దూస్తారు. కక్షలతో ఊగిపోతారు. ప్రతినలు పూనతారు. ప్రతివ్యూహాలు పన్నుతారు. విషజ్వాలలు విరజిమ్ముతారు. అదే స్థాయిలో దంగయి గుడికెళ్లి పొర్లు దండాలు పెడతారు. సమస్యకు పరిష్కారం అవసరమని దేవుణ్ణి వేడుకుంటారు. ఇలాంటి 'కతలు' అన్ని చానళ్లలో ఎన్ని వస్తాయో ఎవరైనా చెప్పగలరా!



★ ★ ★

పాతికేళ్ల ముందు అంటే సరిగ్గా పాతికేళ్లముందు చిన్ని తెర ఎలా వుండేది? నేటి ఐటి కుర్రతరం ఉదయించక ముందు టెలివిజన్ ఇలా వుండేదని ఎవరైనా చెబితే ఎవరైనా నమ్మగలరా! కనీసం టీవీ తెర అయినా నమ్మకంగా వింటుందా?

అప్పట్లో ఈటీవీ అంటే ఈనాడు టెలివిజన్ కాదు. ఎడ్యుకేషనల్ టెలివిజన్! అంటూ ఒక వాక్యంలో కూడా తేదాను వివరించవచ్చు. మరి అటువంటి బుల్లి తెర నేడు ఇలా ఎలా పరిణమించింది? అనే ప్రశ్నకు సమాధానమివ్వాలంటే... పాతికేళ్ల పరిణామాల్ని కుదించి చెప్పుకోవాలి.

నిజానికి 1982 ఆగస్టు 15న మన దేశంలో రంగుల టీవీ ప్రవేశించింది. ఆ సంవత్సరమే (నవంబర్ 19) జరిగిన ఆసియాడ్ క్రీడలకోసం టెలివిజన్ రంగుల అవతారం ధరించింది.

ఆ మాటకు వస్తే మన దేశంలో టీవీ ప్రసారం కూడా తమాషాగానే కనిపిస్తుంది. టెలివిజన్ వంటి ఖరీదైన వినోదసాధనం మన దేశానికి అవసరమా! అని చాలా కాలం చర్చ జరిగింది. ఒక రకంగా ఆలస్యం కూడా అయ్యింది. 1959లో ఢిల్లీలో ఎగ్జిబిషన్ జరిగింది. అందులో ఫిలిప్స్ (ఇండియా) సంస్థ టీవీ ప్రసారాలు ఎలా జరుగుతాయో ప్రయోగాత్మకంగా వివరించడానికి ఒక ట్రాన్స్‌మీటర్ వినియోగించింది. ఎగ్జిబిషన్ తర్వాత తక్కువ ధరకు భారత ప్రభుత్వానికి ఇచ్చింది. సామాజిక అభివృద్ధి, విద్య వంటి వాటిని సాధించడంలో తోడ్పడే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంలో టీవీ ఏరకంగా దోహదపడుతుందో అధ్యయనం చేయాలని భావించారు. అప్పటి లక్ష్యం అదే! తర్వాత యునెస్కో ఇరవై వేల డాలర్ల పైకాన్ని కమ్యూనిటీ టీవీ సేవల కొనుగోలుకు కేటాయించింది. అలాగే అమెరికా కొన్ని పరికరాలు ఇవ్వజూపింది. ఇలా

మళ్లీ పురాణాల్లోకి...

జులై 7న ఏక్తాకపూర్ 'మహాభారత్' మొదలవుతున్నట్టు ఇటీవల చానళ్ల వార్తలలో ప్రముఖమైన అంశంగా మారింది. 1987లో రామాయణ్ దూరదర్శన్‌లో మొదలైంది. 1988లో మహాభారత్ వచ్చింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఎన్‌డీటీవీ ఇమేజిన్ చానల్ రామానంద సాగర్ తోనే మరలా రామాయణం రూపొందించింది. దాంతో స్టార్ ప్లస్‌లో మహాభారత్, సన్ ఎక్స్‌లో జైమాలి విష్ణోదేవి ప్రసారమవుతున్నాయి. దీనికి తెలుగు తెర మినహాయింపు కాదు. ఇప్పుడు జెమినీ, మా, ఈటీవీలలో పురాణాల ఆధారమైన సీరియల్స్ చాలానే వస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ పోకడను ఎవరూ విమర్శించకపోవడం విడ్డూరం.

మూడు కారణాల నేపథ్యంలో 1959 సెప్టెంబర్ 15న ఢిల్లీలో టీవీ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ రోజుల్లో ఆ ప్రసారాలు కేవలం నలభై కిలోమీటర్ల పరిధిలోనే వుండేది. వారానికి రెండు రోజుల చొప్పున, రోజుకు 20 నిముషాలపాటు కార్యక్రమాలు వుండేవి. 180 టెలిక్లబ్బుల సభ్యులు ఈ కార్యక్రమాలు చూసేవారు.

అయితే సీరియళ్లు ఎలా మొదలయ్యాయి?

ఈ ప్రశ్న చాలా సహజంగా ఎదురవుతుంది. భారతీయ బుల్లితెరకు స్ఫూర్తి అమెరికా తెర అని చాలామంది భావించవచ్చు. కానీ అది నిజం కాదు. 'కమ్ విత్ మి' అనే అర్థంగల మెక్సికో మాతృక స్ఫూర్తి. ఇది కుటుంబ నియంత్రణ సందేశం వ్యాప్తి చేయడానికి ఒక ప్రయివేటు సంస్థ చేసిన ప్రయత్నం. వలస వచ్చిన ఒక అమ్మాయి కుట్టు పనితో ధనవంతురాలు కావడం వస్తువు. అది కూడా సింగర్ కుట్టు మిషన్ వాడి! దీనిని సింగర్ కుట్టుమిషన్ ప్రాయోజితం చేసింది. ఈ కార్యక్రమం ప్రసారం తర్వాత ఆ కుట్టు మిషన్లకు గిరాకీ బాగా పెరిగిందట.

అభివృద్ధి అంశంగా గల ఇటువంటి 'సోప్ ఒపెరా' ప్రయోగాలు చేయడం అవసరమని 1983లో వర్ధమాన దేశాల ప్రతినిధులతో న్యూయార్క్‌లో సమావేశం జరిగింది. ఆ సమావేశానికి మన దేశం నుంచి ఎస్‌ఎస్ గిల్ హాజరయ్యారు. ఆ స్ఫూర్తితో మన దేశంలో 'హమ్ లోగ్' 1984 జులై 7న మొదలైంది. అది వారానికి రెండు రోజులు ప్రసారమయ్యేది. ఈ కార్యక్రమంలో సందేశం -వినోదం కలిసి వుండేవి. స్థూలంగా ఉత్తర భారతదేశపు మధ్య తరగతి కుటుంబ వాతావరణంతో సాగినా ఇందులో స్మగ్లింగ్, రాజకీయ అవినీతి, మాఫియా వంటి అంశాలు చర్చకు వచ్చేవి. ప్రతి ఎపిసోడ్ కూడా సినీ నటుడు అశోక్‌కుమార్ సందేశంతో ముగిసేది. పదమూడు ఎపిసోడ్ల మేర కుటుంబ నియంత్రణ సందేశం సాగి తర్వాత ఇతర అంశాలు ప్రధానమయ్యాయి. దీనికి వీక్షకుల ప్రతిస్పందన ఆధారం. ఈ 'హమ్ లోగ్' విజయంతో మనదేశంలో సీరియళ్ల శకం మొదలైంది.

అంతకు ముందు టీవీలో ప్రకటనలు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. హమ్ లోగ్‌ను నెస్లె సంస్థ మాగీ నూడుల్స్ ప్రాయోజితం చేసింది. తర్వాత టూ మినిట్స్ నూడుల్స్ ఎంత ప్రచారంలోకి వచ్చిందో అందరికీ తెల్సిందే. అంతే సీరియళ్ల రాకతో సినీ తారల ప్రకాశం, ప్రకటనదారుల ప్రయోజనం ఒక్కసారి సిద్ధించాయి.

ప్రయోజనంతో కూడిన వినోదం

ఈ విషయం నేడు చాలా మందికి ఆశ్చర్యం కల్గించవచ్చు. కానీ అప్పట్లో అటువంటి అర్థవంతమైన 'బునియాద్' (పునాది) ప్రసారమైంది. ఇండియా, పాకిస్తాన్ ఏర్పాటు నేపథ్యంలో ఈ సీరియల్ తయారైంది. బాసు చటర్జీ, సత్యజిత్‌రే, శ్యామ్ బెనెగల్, గోవింద నిహ్లానీ వంటి గొప్ప సినీ ప్రముఖులు టీవీరంగంలోకి ప్రవేశించారు. బాసు చటర్జీ 'రజని', సాయిర్ మీర్జా 'నుక్కడ్', నిహ్లానీ 'తమస్', బెనెగల్ 'భారత్ ఏక్ ఖోజ్' వంటి గొప్ప ప్రయోగాలు భారతీయుల



తెల్సా...?

- నావల్ అనే ఆంగ్ల పదానికి తెలుగు వాడుక నవల. అయితే టెలివిజన్ నవల అనేది సీరియల్‌కు మూలం. మెక్సికో భాషలో నాటిని టెలినోవెలా అనేవారట. దానికి అర్థం టెలివిజన్ నవల అని! అదే సీరియల్ అన్నమాట.
- న్యూస్ అంటే సెన్సేషన్ అని ఎలా భావిస్తున్నామో టీవీ చానల్ పరంగా నేడు భాష అంటే సంకరం అని పరిగణిస్తున్నారు. ఒక తెలుగు మాత్రమే కాదు హిందీ పరిస్థితి కూడా అంతే అని భాషా ప్రేమికుల బాధ.
- 1928 జులై 3న ప్రపంచంలోనే మొదటిసారిగా రంగులలో టీవీ ప్రసారం మొట్టమొదట ప్రసారమయ్యాయి.
- 1984 జులై 7న తొలి భారతీయ సీరియల్ 'హమ్ లోగ్' మొదలైంది.

అప్పుడు నవ్వారు...

వంటలు, కుట్లు-అల్లికలు అని జోకులు వేసే కాలం పోయింది. అదంతా గత వైభవం. నేడు ఆ పరిస్థితి లేదు. ఇటీవల ఈటీవీ ప్రతిరోజు వంట కార్యక్రమం ప్రారంభించింది. ఈటీవీ-2, టీవీ-9 లోకూడా వంటలు తప్పడం లేదు. మావూరి వంట మాటీవీదైతే, మీఇంటి వంట జీ తెలుగుది. జీ తెలుగుకు మంచి ఆదాయం తెచ్చిపెట్టిన తొలి కార్యక్రమం వంటల కార్యక్రమమే. ఇప్పడు అందరూ వంట దారిలో వున్నారు. ఇక రంగ వల్లుల గురించి చెప్పనక్కరలేదు. మొన్న సంక్రాంతికి అయితే చానళ్లు, పత్రికలు పోటీపడి ముగ్గులు వేశాయి. మరి ఈ ప్రస్థానం ఎక్కడి నుంచి ఎక్కడికి?

బుల్లితెరమీద జరిగాయని తెలుసుకోవడం నేడు ఆశ్చర్యం కలిగిస్తుంది. అలాగే ఆస్పత్రుల కథనాల ఆధారంగా జీవన్‌రేఖ, డాక్టర్ సాహెబ్, రాజకీయ వ్యంగ్య ప్రయోగాల / కాకాజీ కహానీ', ఆర్.కె.నారాయణ్ 'మాల్గుడి డేస్', సత్యం శంకర మంచి 'అమరావతి కథలు'...ఇలా చాలా గొప్ప ప్రయోగాలు జరిగాయి. అర్థవంతమైన ప్రయత్నాలు 1987లో రామాయణ్, తర్వాత 1988లో మహాభారత్ మహాగొప్పగా విజయవంతం కావడంతో సినీ కమర్షియల్ పర్సనాలిటీ తాకిడి పెరిగింది.

సినీ వాణిజ్య వర్గాల పోటీ దృష్టి పెరిగిన తర్వాత సంభవించిన కీలకమైన మార్పు ఉపగ్రహ టీవీ ప్రసారాలు. దాంతో పాటు ప్రపంచీకరణ, ప్రయివేటు చానళ్లు, వాణిజ్య వర్గాల ఉధృతి కలసి వచ్చాయి. ఇది 1990వ దశకం కథ. జీ, సోనీ, స్టార్, సన్, ఈనాడు... ఇలా మొదలైన చానళ్లు తామర తంపరగా వచ్చాయి. దూరదర్శన్‌లో శాంతి, స్వాభిమాన్ డైలీ సీరియళ్లు రక్తికట్టాయి. ప్రయివేటు చానళ్లలో మొదట సినిమాలు, సినిమా ఆధారిత కార్యక్రమాలు విపరీతంగా పెరిగాయి. దూరదర్శన్‌లో సినిమాలు వేయాలని 1983 జనవరి 28న నిర్ణయించారు. అప్పట్లో చిత్రహార్, చిత్రలహరి, చాలా ప్రాచుర్యంలో వున్నాయి. క్రమంగా భారతీయ టెలివిజన్ తెరమీద ఎన్ని సినిమాలు ప్రదర్శితమయ్యాయో లెక్కించడం కష్టం. జీ సంస్థ వారి వార్తాచానల్ 'జీ న్యూస్' ఇండియా అనే చానల్ కొంత కాలం నడిచింది. అందులో రోజుకు నాలుగు సినిమాలు వేసేవారు. ఇది ప్రపంచపు వింత అని టీవీ విమర్శకులు అనడం గమనార్హం. తెలుగులో కూడా ఈరోజు రాత్రి 9.30 గంటలకు మరలా 2.30 గంటలకు అని ఒకే సినిమా ప్రచారం కొంతకాలం నడిచింది.

మరి ఇప్పుడో...

పాతికేళ్ల తర్వాత చూస్తే నేడు టీవీ కార్యక్రమాలలో తేడా చాలా వుంది. వినోదం, విద్య కలగలసిన సంప్రదాయముంది. అప్పట్లో సినిమాలు, వార్తలు, సీరియళ్లు కలిసి ఒకే చానల్లో వుండేవి. నేడు అలా కాదు. ఇప్పుడు వార్తలకూ, సినిమాలకూ, సీరియళ్లకూ, భక్తికీ, క్రీడలకూ వేర్వేరు చానళ్లు వస్తున్న రోజులివి. అంతేకాదు ట్రావెల్ అండ్ లివింగ్ అనీ, గుడ్ టైమ్స్ అనీ ఆనందకర విషయాలతో చానళ్లు వస్తున్నాయి. వంటలు, ఆరోగ్యం, మార్కెట్ వగైరా అంశాలకు ప్రాధాన్యత వహిస్తున్నాయి. మరోవైపు గేమ్‌షోలు, రియాల్టీ షోలు విపరీతంగా పెరుగుతున్నాయి. పాట, ఆట నైపుణ్యాలు ప్రదర్శించడానికి రకరకాల పోటీలతో కార్యక్రమాలు రూపొందుతున్నాయి. మరోవైపు నేరాలు ఘోరాలు టైపు డ్రమటైజ్ క్రైమ్ కథనాలు రకరకాల చానళ్లలో వివిధ రకాల పేర్లతో ప్రాచుర్యం పొందుతున్నాయి. ప్రతి పత్రికాభిమానీ, ప్రతి రాజకీయ నాయకుడూ చానల్ పెట్టాలని ఉవ్విళ్లూరుతున్నారు నేడు. అదే సమయంలో జర్నలిజంలో రాజకీయం, వాణిజ్యం కలిసిపోయి వార్తలంటే సొంత ఎజండాకు బాకా అనే రీతిలో సాగుతున్నాయి. రాజకీయపార్టీలు చానళ్లు ప్రారంభించడం ఇప్పుడు పాత విషయం.

అదే సమయంలో వినోదం అనేది ఒక స్థిరమైన లాభదాయకమైన పరిశ్రమగా మారింది. ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తోంది. వాణిజ్యవేత్తలకూ, రాజకీయవేత్తలకూ ప్రచారాన్ని ఇస్తోంది. సాంకేతిక పరమైన నాణ్యత స్పష్టంగా గమనించగలం ఇప్పుడు. అద్భుతమైన ప్రతిభానైపుణ్యాలు కల కొత్తతరం ఇప్పుడు గొప్పగా రాణిస్తోంది. అందువల్లనే నేడు మన జీవితాలతో టెలివిజన్ విడదీయనంతగా పెనవేసుకుపోయింది! ❄

సోప్స్ అంటే...?

సీరియళ్లను సోప్ ఒపెరా అంటారు. కుటుంబగాథలను మధ్యాహ్నం ప్రసారం చేస్తే బట్టలు ఉతుక్కుంటూ చూసేవారు. అందువల్ల ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ వంటి సంస్థల సబ్బుల ప్రకటనలను విరివిగా ప్రసారం చేసేవి. అందువల్ల వాటికి సోప్ ఒపెరా అని పేరు వచ్చింది. అది క్రమంగా సోప్స్ అనే పరిస్థితికి మారిపోయింది.



పెసర పకోడి

నిలయం
శ్రీకాకుళం

కావలసిన వస్తువులు

పెసలు - 2 కప్పులు,
తెల్ల శనగలు - 2 కప్పులు,
బియ్యప్పిండి - 1 కప్పు,
అలసందలు - 1 కప్పు,
పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, అల్లం, నూనె, ఉప్పు, - తగినంత.

తయారుచేసే విధానం

పెసలు, తెల్లశనగలు, అలసందలు మొలకెత్తించి ఉంచాలి. అల్లం, పచ్చమిర్చి, మొలకెత్తిన గింజలు మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. తర్వాత బియ్యప్పిండి కొత్తిమీర, కరివేపాకు, ఉప్పు కలిపి వుంచుకోవాలి. బాండీలో నూనె కాగాక పిండిని కొద్దికొద్దిగా వేసి వేయించాలి. ఈ పకోడీలు కరకరలాడుతూ బాగుంటాయి. కావాలంటే ఉల్లిపాయకూడ వేసుకోవచ్చు.



క్యాలీ ఫ్లవర్ మసాలా కూర

కావలసిన వస్తువులు

క్యాలీఫ్లవర్ - 1 పువ్వు,
పెరుగు - 1 కప్పు,
కారం - 1 టీ స్పూన్,
పసుపు - చిటికెడు
మసాలాకు కావలసిన వస్తువులు

దాల్చినచెక్క- 5 గ్రాములు, లవంగాలు - 10, గసాలు - 2 టీ స్పూన్లు, జీలకర్ర - 1 టీ స్పూన్, సాజీరా - 1 టీ స్పూన్.
అన్నిటిని నూనెలో వేయించి పొడర్ చేయాలి.

కూరకు కావలసిన పదార్థాలు

నూనె - 1 టేబుల్ స్పూన్, అల్లం వెల్లుల్లిపేస్ట్ - 1 టీ స్పూన్, ఆవాలు - 1/2 టీ స్పూన్, జీలకర్ర - 1/2 టీ స్పూన్, పచ్చిమిర్చి ముక్కలు - 1 టీ స్పూన్, ఉప్పు - తగినంత, కొత్తిమీర - 1/2 కప్పు.

తయారు చేసే విధానం

క్యాలిఫ్లవర్ ముక్కలకు పెరుగు, కారం, పసుపు వేసి అరగంటసేపు నానబెట్టాలి. ఒక గిన్నెలో నూనె వేసి అందులో అల్లం, వెల్లుల్లి, జీలకర్ర, ఆవాలు, పచ్చిమిర్చి ముక్కలు, మసాలా పొడి, క్యాలీఫ్లవర్ వేసి ఉడికించాలి. చివరిగా ఉప్పు వేయాలి. కొత్తిమీర కూడా వేసుకోవచ్చు. దీనిని రోటీ, నాన్ చపాతీతో తినాలి. చాలా బావుంటుంది.

మొక్కజొన్న దోసెలు

కావలసిన వస్తువులు

పచ్చి మొక్కజొన్నలు - 2 కప్పులు,
నానబెట్టిన బియ్యం - 1 కప్పు,
పచ్చిమిర్చి - 10,
ఉల్లి తరుగు - 1 కప్పు,
పంచదార - 2 టీ స్పూన్లు,
అల్లం - చిన్నముక్కలు,
జీలకర్ర - 1 టీ స్పూన్,
కొత్తిమీర తరుగు - 1/4 కప్పు,
ఉప్పు, నూనె- తగినంత

తయారుచేసే విధానం

బియ్యం, మిర్చి, అల్లం, పంచదార కలిపి మిక్సీలో వేసి రుబ్బి తీయాలి. తరువాత మొక్కజొన్నలను వేసి మెత్తగా రుబ్బాలి. మొక్కజొన్న పిండిలో సిద్ధంగా ఉన్న బియ్యప్పిండి మిశ్రమం, జీలకర్ర, కొత్తిమీర తరుగు, ఉల్లి తరుగు వేసి కలపాలి. తగినన్ని నీళ్ళు పోసి దోసెల పిండిమాదిరిగా గరిట జారుగా చేసుకోవాలి. పెనం వేడి చేసి పిండిని రెండు గరిటెలు వేసి దోసె మాదిరి చేయాలి. దీనికి నూనె తగినంత వేసి కాల్చాలి. కొబ్బరి చట్నీతో లేదా అల్లం పచ్చడితో వడ్డిస్తే చాలా రుచిగా ఉంటుంది.



రుచి



క్యాబేజీ పకోడి

కావలసిన పదార్థాలు

క్యాబేజీ - పావు కేజీ, శనగపిండి -200 గ్రాములు, బియ్యప్పిండి - 2 టీ స్పూన్లు, కారం-తగినంత, ఉప్పు-తగినంత, సోడా - చిటికెడు, నూనె - 100 గ్రాములు.

తయారు చేసే విధానం

ముందుగా క్యాబేజీ సన్నగా తరగాలి. తరువాత శనగపిండి, బియ్యంపిండి, కారం, ఉప్పు, చిటికెడు సోడా కలిపి ఒక గిన్నెలో వేసుకోవాలి. తరువాత సన్నగా తరిగి వుంచుకున్న క్యాబేజీని కలపాలి. ఇందులో తగినన్ని నీళ్లు పోసుకుని కలుపుకోవాలి. తరువాత బాండీలో నూనె కొంచెం వేసి కాగనివ్వాలి. కలిపి ఉంచుకున్న మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా తీసుకొని నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. ఇవి వేడివేడిగా తింటే చాలా బాగుంటాయి. దీనికి ఎక్కువ శ్రమ పడనవసరం లేదు. ఎవరయినా అతిథులు వచ్చినప్పుడు పది నిముషాల్లో చేసి పెట్టొచ్చు.

రాచరికపు ఆస్థానం - రాజస్థాన్

యాజీవ్

కొన్ని ప్రదేశాలు తమలోని చారిత్రక వాసనలు, ఆనవాళ్లు అంత సులభంగా పోగొట్టుకోవు. అటువంటి ప్రదేశాలలో విహరిస్తుంటే చరిత్రలోకి ప్రత్యక్షంగా వెళ్లిన అనుభూతి కలుగుతుంది. ఆనాటి అద్భుతాలను చూసి ఆశ్చర్యమనిపిస్తుంది. చాలా ప్రదేశాలు 'ఆధునికీకరణ'కు బలైపోయినా, కొన్ని మాత్రం ఇంకా ఆనాటి జవసత్వాలతో ఒకింత సజీవంగానే ఉన్నాయి. అటువంటి ప్రదేశాలను సందర్శించడం, వాటి గురించి తెలుసుకోవడం, ప్రత్యక్షంగా చూసి, చరిత్రలో గడిచిన అనుభవాలను సొంతం చేసుకోవడం... ఎలా ఉంటుందో ఒకరు చెప్పలేని స్థితి. ఎవరికి వారే స్వీయానుభవం ద్వారా పొందవలసినదే.

పేరులోనే రాజసం, గాంభీర్యం, గర్వం, ఔన్నత్యం తొణికిసలాడే రాచరికపు నెలవు రాజస్థాన్. రాజస్థాన్ పేరులో రాచరికం ఉన్నా మనకి గుర్తొచ్చేది మాత్రం ఎడారులు, కళ్లు మిరుమిట్లు గొలిపే ఎరుపు, పసుపు వస్త్రాల రంగులు, ఒంటెలు. కానీ రాజపుత్ వీరుల గాథలు, కోటలు, దేవాలయాలు, అత్యంత ప్రాచీనమైన పర్వత శ్రేణులైన ఆరావళి... ఇవన్నీ రాజస్థాన్‌లో భాగాలే.

రాజస్థాన్‌లోనే ఉన్న ఏకైక హిల్‌స్టేషన్ అయిన మౌంట్ అబు గురించి ఇంతకు ముందే తెలుసుకున్నాం. అలాగే రాజస్థాన్‌లోని అద్భుత, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పక్షుల ఆవాస కేంద్రం భరత్‌పూర్ (కిమోలాదేవ్ జాతీయవనం) గురించీ తెలుసుకున్నాం. ఇది కాక రాజస్థాన్‌లో జైపూర్, ఉదయ్‌పూర్, జైసల్మేర్ ప్రదేశాలూ తప్పక చూడవలసినవే.

జైపూర్ ప్రత్యేకత ఏంటి?

జైపూర్ రాజస్థాన్ రాజధాని. దీనికో ప్రత్యేకత ఉంది. ఆ ప్రత్యేకతకో కథ ఉంది. 1867లో వేల్స్ యువరాజు జైపూర్‌ని సందర్శించడానికి వచ్చాడు. ఆయన రాకను పురస్కరించుకుని, గౌరవసూచికంగా నగరాన్నంతా గులాబీ రంగుతో నింపేశారు. గులాబీ రాజపుత్‌ల ఆతిథ్యానికి, అతిథి మర్యాదకి గుర్తు. అప్పటినుండి జైపూర్ 'పింక్ సిటీ'గా ప్రాచుర్యం పొందింది. ఇక్కడ లభించే రంగురంగుల ఆభరణాలే కాక 'హవా మహల్' జైపూర్‌కి ప్రత్యామ్నాయ రూపంగా మారింది. ఇంత పేరుందికదా ఎంత అద్భుతంగా ఉంటుందో అని ఊహించుకునే వారికి కాస్త నిరాశే మిగుల్చుతుందీ గాలి మందిరం. చుట్టూ జనాల హడావుడి, మామూలు కట్టడాల మధ్య ఈ ఎర్రరాళ్ల నిర్మాణం ఉంటుంది. కానీ ఈ భవనంలో 953 చిన్న చిన్న కిటికీలుంటాయి. రాజుగారి దగ్గర ఉండే స్త్రీలు నగరంలోకి వెళ్లకుండా, తమను బయటివారు చూడకుండా ఈ భవనంలో 'బంధించే' వారని అంటారు. ఇప్పటికీ 5 అంతస్తుల భవనంలోకి ప్రవేశం లేదు.



జైపూర్‌ని 18వ శతాబ్దంలో జైసింగ్ నిర్మించాడు. మనదేశంలో తొలి 'ప్లాన్డ్' సిటీ జైపూర్ అని అంటారు. చాలామంది జైపూర్ నుండి ఎడారి పట్టణాలైన జైసల్మేర్, జోధ్‌పూర్‌కి ప్రయాణిస్తుంటారు. జైపూర్‌లో వేడి, దుమ్ము విపరీతంగా ఉండి, విహారయాత్ర స్ఫూర్తిని కాస్త తగ్గించే ప్రమాదమూ లేకపోలేదు. హవామహల్ కాక జైపూర్‌లో చూడవలసినవాటిలో అంబర్‌కోట ముఖ్యమైనది.

అంబర్‌కోట అందం అదరహో

జైపూర్‌కి దాదాపు 10-11 కిమీ దూరాన ఉన్న ఈ కోట 1600-1727 మధ్యలో 'కఛ్వా'ల నివాసంగా ఉండేది. హిందూ ముస్లిం వాస్తు నిర్మాణ శైలితో ఈ రాజకోట అద్భుతంగా ఉంటుంది. కోట లోపల శీష్‌మహల్ చెప్పుకోదగ్గది. అన్ని గోడలపైన వేలాది అద్దాలు అతికించి ఉంటాయి. ఈ కోట కాస్త ఎత్తులో ఉండటం వలన ఎక్కడం కాస్త కష్టమనిపిస్తుంది. అందువల్ల చాలామంది ఏనుగులపై వెళ్తుంటారు. ఏనుగులపై ఎక్కాలనుకుంటే ఉదయాన్నే అక్కడికి చేరుకోవడం మంచిది.

శత్రుదుర్భేద్య కోట

ఇంతవరకూ ఎవరికీ, ఏ యుద్ధంలోనూ లొంగని శత్రు దుర్భేద్యమైన కోటగా పేరుపడింది జైగఢ్ కోట. అందమైన ఉద్యానవనాలు, సుందరదృశ్యాలు ఇక్కడ చూడవచ్చు. ఇక్కడ ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఫిరంగి ఉంది. దీన్ని ఒకే ఒక్కసారి ఉపయోగించారట. జైవన అనే పేరున్న ఈ ఫిరంగిలో సగం మందుగుండు వాడినా, గుండు 35 కిమీ దూరం వెళ్లిందంటారు.

చిన్ని కోట

జైపూర్‌లోని మూడవది, చిన్నదీ అయిన కోట సహర్‌గఢ్. ఇక్కడ నుండి మాన్‌సింగ్ సరస్సుతోబాటు జైపూర్ నగరాన్నీ చూడవచ్చు. విహారయాత్రకు వచ్చిన వారి వికృత చేష్టలకు బలై ఒక వికృత జ్ఞాపకంగా మారుతున్న చారిత్రక నిర్మాణానికి ఇదో మచ్చుతునక. సందర్శకులు గోడలపై ఎందుకు తమ పేర్లను పిచ్చిగా రాసుకుంటారో అర్థం కాదు.

ప్రాచీన కట్టడాల ఔన్నత్యాన్ని, విలువను గుర్తించడం అందరికీ అత్యవసరం.

కోటల తరువాత ఇక్కడో రాజమందిరం ఉంది. 'సిటీప్యాలెస్'గా పిలువబడే ఈ సువిశాల రాజమందిరం ఏడవవంతు జైపూర్‌ని ఆక్రమించుకుని విస్తరించి ఉంది. రెండవ జైసింగ్ మహారాజు దీనిని నిర్మించాడు. ఇందులో మరిన్ని మహళ్లు - చంద్రమహల్, ముబారక్ మహల్, హవామహల్ వంటివి ఉన్నాయి.

అక్కడ ఇళ్లన్నిటికీ నీలిరంగే

ఢిల్లీ దర్శించిన వారికి జంతర్‌మంతర్ గుర్తుండే ఉంటుంది. జైసింగ్ 1727-1734 మధ్యలో ఉత్త భారతదేశంలో మొత్తం 5 జంతర్‌మంతర్‌లను నిర్మించాడు. వీటిలో అతి పెద్దది జైపూర్‌లో ఉంది. అంతరిక్ష పరిశీలనకు సంబంధించిన నిర్మాణాలు, పరికరాలు ఇక్కడ ఉన్నాయి. కానీ వీటిని వివరించేందుకు ఎటువంటి సౌకర్యమూ లేదు. రాజస్థాన్‌లో చూడదగ్గ మరో ప్రదేశం జోధ్‌పూర్. ఆ రాష్ట్రంలో ఇదే రెండవ పెద్ద పట్టణం. దీనిని సన్‌సిటీ (ప్రతిరోజూ వేడిగానే ఉంటుంది మరి!), బ్లూసిటీ అని కూడా అంటుంటారు. థార్ ఎడారి అంచులో ఉండే ఈ సన్‌సిటీని 1459లో రావుజోధా అనే రాథోడ్ రాజ్యపాలకుడు నిర్మించాడు. అప్పట్లో రాజస్థాన్‌లోని మార్వార్ అనేవాళ్లు. దానికి కొత్త రాజధానిగా, రూపొందించబడింది. మండోర్ అనేది అంతకు ముందున్న రాజధాని. దాని తాలూకు ఆనవాళ్లు ఇప్పటికీ కనిపిస్తుంటాయి. మార్వార్ ప్రాంతీయులు కాబట్టి ఇక్కడి ప్రజలను మార్వారీ / మార్వాడీ అని అంటారు.

జోధ్‌పూర్ పాతనగరం ప్రత్యేకమైనది. ఇక్కడి ఇళ్లకు నీలిరంగు కలిపిన సున్నం వేసి ఉంటాయి. అందుచేత అన్ని ఇళ్లూ ప్రత్యేకంగా, నీలంగా కనిపిస్తూ దీనికి బ్లూసిటీ అనే పేరుని సార్థకం చేశాయి. ఒకప్పుడు బ్రాహ్మలు మాత్రమే వేరుగా ఉండాలని ఇళ్లకు నీలం రంగు వేసుకునేవారట. ఇప్పుడు అటువంటి వ్యత్యాసమేమీ లేదు. ఇప్పటికీ బ్రహ్మపురి అనే ప్రాంతంలో ఇళ్లు నీలిరంగుతో ఉంటాయి.

అతిపెద్ద కోట

జోధ్‌పూర్‌లో మెహ్రగఢ్ కోట ఉంది. మొత్తం రాజస్థాన్‌లోనే అతిపెద్ద కోట ఇది. ఇది 150 మీటర్ల ఎత్తున ఉన్న ఒక చిన్న కొండమొత్తం ఆక్రమించుకుని ఉంటుంది. దీనిని కోట అనడం కంటే ఒక చిన్న పట్టణం అనవచ్చు. విశాలమైన మహళ్లు, విస్తరించి ఉన్న ఉద్యానవనాలు, దేవాలయాలు ఈ కోటలో ఉన్నాయి.

చాలా కోటల్లోలాగే ఇందులోనూ మోతీమహల్, శీష్‌మహల్, ఫూల్‌మహల్ జనానా దేవుడీ (రాజుగారి భార్యలు ఉండేవారు) ఉన్నాయి. ఇప్పుడు ఇక్కడ పనిచేసేవారు ఆనాటి వస్త్రధారణతో ఒక రకమైన వాతావరణాన్ని ఆపాదిస్తూ, చరిత్రను సాక్షాత్కరిస్తారు.

ఇవిగాక, ఉమైద్‌భవన్ ప్యాలెస్ (ఇప్పటి జోధ్‌పూర్ మహారాజు ఇక్కడే నివసిస్తుంటాడు. ఇందులో కొంతభాగం హోటల్‌గా మార్చబడింది) జస్వంత్ తడ అనే సరస్సు, కైలాస సరస్సు వంటివి చూడదగ్గవి.

జోధ్‌పూర్‌లో మంచి వస్త్రాలు లభిస్తాయి. అలాగే హస్తకళలు ఇక్కడ ప్రత్యేకంగా ఉంటాయి.

జోధ్‌పూర్ తరువాత రాజస్థాన్‌లో చూడదగ్గవి జైసల్మేర్.

జైసల్మేర్‌ను గోల్డెన్ సిటీ అంటారు. ఇది మనదేశానికి 'అతి పశ్చిమంలో' ఉంటుంది. పాకిస్తాన్‌కు ఆనుకుని ఉంటుందనుకోండి. ఒకరకంగా థార్‌లో ఉన్నట్లే. ఇక్కడి నుంచి ఎడారిలో సఫారీలు బావుంటాయి. జైసల్మేర్‌లోనూ ఒక కోట ఉంది. దాని నిండా దుకాణాలు, హోటళ్లు, ఇళ్లతో కళకళలాడుతూ ఉంటుంది.

జైపూర్ నుంచి బస్సులో గానీ, ఢిల్లీ నుంచి పోఖ్రాన్ మీదుగా రైల్లోగానీ, విమానంలోగానీ జైసల్మేర్ చేరవచ్చు. ఈ 'నగరం' చాలా చిన్నది. కాలి నడకన ఆ చివర నుంచి ఈ చివర వరకూ వెళ్లవచ్చు.

ఎడారి చూడాల్సిందే!

రాజస్థాన్ చేరి ఎడారిలో అడుగు పెట్టకపోతే బావుండదు. సన్నని ఇసుక మేటలు, కొండలు చూడటానికే ఎంతో అద్భుతంగా ఉంటాయి. ఎడారిలో ఒంటె సవారీ కొత్త అనుభూతినిస్తుంది.

ఈసారి రాజస్థాన్‌కి వెళ్లాలనుకుంటే థార్ ఎడారి కూడా కచ్చితంగా చూసేలా ప్లాన్ చేసుకోండి. రాచరికపు ఆనవాళ్లు బహుశ మరే ప్రాంతంలోనూ లేనంతగా రాజస్థాన్‌లో చూడవచ్చు. మరి చూద్దామా? ❄





అప్పటికప్పుడు ఆవిరి పట్టి ఆలపించా

చందు

ఆ మధ్య వచ్చిన 'చిరుత'లో 'చమకా... చమకా... చమ్‌కీరే చిన్నారీ చింగారే...' పాట యువతను ఉర్రూతలూపింది. సరికొత్త గాత్రంతో మీటిన ఈ గీతం ఎవరు పాడారు? అని ఆరా తీసేలా చేసింది. 'పాండు రంగడు'లో 'రాసిస్తారా విల్లు రాసిస్తారా ....' అంటూ తన గాన మాధుర్యాన్ని రాసిచ్చేసింది. బి.కాం చదువుతున్న ఈ వర్ధమాన గాయకురాలి పేరు గీతా మాధురి. జీ టీవీలో ప్రసారమవుతున్న ప్రోగ్రామ్ 'సరిగమప' యాంకర్‌గా ఉన్నారు. ఈమధ్యనే డబ్బింగ్ కళాకారిణిగా తొలి అడుగు వేశారు. గాయనిగా చిత్ర, శ్రేయా ఘోషల్‌లా పైకి ఎదిగి... డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, యాంకర్‌గా, సింగర్‌గా సునీత అంత పేరు తెచ్చుకోవాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్న గీతా మాధురి చెప్పున్న ముచ్చట్లు...

నా బాల్యమంతా ఇక్కడే (హైదరాబాద్) గడిచిపోయింది. ప్రస్తుతం బి.కాం థర్డ్ ఇయర్ చదువుతున్నాను. నాన్నగారి పేరు ప్రభాకర శాస్త్రి. ఎస్.బి.హెచ్‌లో బ్రాంచ్ మేనేజర్. అమ్మ లక్ష్మి హౌస్ వైఫ్. థర్డ్ క్లాస్ చదువుతున్నప్పుడు స్కూల్లో పాటల పోటీ పెట్టారు. అందరూ తప్పనిసరిగా పార్టిసిపేట్ చేయాలన్నారు. దీంతో ప్రాక్టీస్ చేశాను. అమ్మ క్యాసెట్ తెప్పించి వినిపించింది. సాధన చేసి పాడాను. ఆ కాంపిటీషన్‌లో ఫస్ట్ ప్రైజ్ వచ్చేసరికి... సంగీతం నేర్పిస్తే బాగుంటుందని పేరెంట్స్ అనుకున్నారు. థర్డ్ క్లాస్ నుంచి సంగీతం నేర్చుకున్నాను.

తొలి అవకాశం

కొచ్చర్లపల్లి పద్మావతిగారు, రామాచారి (శ్రీరామ్ కౌశిక్) గారి దగ్గర సంగీతం నేర్చుకున్నాను. రామాచారి ద్వారా సినిమాల్లో పాడే తొలి అవకాశం వచ్చింది. కులశేఖర్‌గారి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'ప్రేమ లేఖ రాశా' అనే చిత్రానికి రామాచారిగారు మ్యూజిక్ అందించారు. అందులో పాడే అవకాశం ఇచ్చారు. గురువుగారే కీరవాణిగారికి పరిచయం చేశారు. ఆయన సంగీత సారథ్యంలో వచ్చిన 'ఖతర్నాక్' చిత్రంలో 'ఆ గగనంలోన తారా జ్యోతి కిరణం నువ్వయితే...' అనే పాట పాడాను. ఇప్పటివరకూ 35 సినిమాల్లో పాడాను. అబ్బో వాడేంటో.... వాడి గొడవేంటో... (ఒక్కడున్నాడు), చమకా... చమకా... చమ్‌కీరే చిన్నారీ చింగారే... (చిరుత), రాసిస్తారా విల్లు రాసిస్తారా .... (పాండురంగడు) పాటలు గుర్తింపు తీసుకొచ్చాయి. చిరుతలోని పాటకు ఉత్తమ గాయనిగా మా టీవీ 2007 అవార్డు అందుకున్నాను.

అవకాశాలూ ఉన్నాయి... సింగర్లూ ఎక్కువమందే ఉన్నారు

'మా కాలంలో అవకాశాలు దొరికేవి కావు. మీరు అదృష్టవంతులు. ఈజీగా ఛాన్సులొస్తున్నా'యని చాలా మంది అంటుంటే నిజమే అనిపిస్తుంది. ఒక్కో చిత్రంలో చాలా మంది సింగర్స్ పాడుతున్నారు. ఒక చిత్రంలో పాడితే ఇంకో సినిమాలో పాడే అవకాశం వస్తుందనుకోవడానికి వీల్లేదు. అవకాశాలైతే ఎక్కువే ఉన్నాయి. అలాగే సింగర్స్ కూడా ఎక్కువమందే ఉన్నారు. కాకపోతే వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఎక్కువ కష్టపడాలి. ఈక్రమంలో ఒక్క మెలోడీకే, ఒక్క ఫాస్ట్ బీట్ సాంగ్‌కే పరిమితం కాకుండా.... "గీతా మాధురి'ని పిలిపిస్తే ఎలాంటి పాటైనా పాడగలదు' అన్న పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నాను.

అరవకుండా మెలోడియస్‌గా ఎలా పాడాలో చెప్పారు

సంగీతం నేర్చుకుంటే సింగర్‌కది కచ్చితంగా హెల్ప్ అవుతుంది. మ్యూజిక్ నేర్చుకుంటే వాళ్లు ఏం చెబుతున్నారో... మన నుంచి ఏం ఆశిస్తున్నారో పక్కాగా అర్థమవుతుంది. మనమీద మనకు ఒక రకమైన నమ్మకం ఉంటుంది. రామాచారి దగ్గర లైట్ మ్యూజిక్ నేర్చుకున్నప్పుడు... సినిమా పాట ఎలా పాడాలి? అలాగే ఎక్కడ వెయిట్ పెట్టి పాడాలి? ఎక్కడెక్కడ ఎక్స్‌ప్రెషన్‌తో పాడాలి? భాష యాస ఎలా ఉండాలి?... ఇలా చాలా విషయాలు చెప్పారు. రికార్డింగ్ స్టూడియోకు తీసుకెళ్లి పాడించేవారు. 'మీలో ఈ ప్రాబ్లమ్ ఉంది. సరిచేసుకోండి' అని చెప్పేవారు. టీనేజ్ ఫిమేల్ సింగర్స్ అనేటప్పటికి వచ్చే ఫస్ట్ ప్రాబ్లమ్ 'రేంజ్' (హై పిచ్). మొదట్లో నా వాయిస్‌లో కూడా రేంజ్ లేదనుకున్నాను. రామాచారిగారే నాలో కనిపించకుండా దాగున్న రేంజ్‌ను బయటకు తీసుకొచ్చారు. హై పిచ్ పాటిచ్చి పాడమనేవారు. అరవకుండా పాటను మెలోడియస్‌గా ఎలా పాడాలో చెప్పారు.

వర్ధమాన గాయని గీతా మాధురి చెబుతున్న కబుర్లు...

'చిరుత'లో 'చమకా... చమకా... చమ్‌కీరే...' పాటకు ట్రాక్ పాడాను. బాగా పాడడంతో నాతోనే పాడిద్దామనుకున్నారు. చెన్నయ్ పిలిపించారు. అంతకు ముందు వారంపాటు ఫుల్లుగా పాడేసరికి వాయిస్ పోయింది. మాట్లాడటానికే మాట సరిగ్గా రావడం లేదు. జ్వరం వచ్చిన దానిలా ఉన్నాను. వాయిస్ మార్చి పాడమన్నారు. దీంతో చాలా టెన్షన్ పడ్డాను. అప్పటికప్పుడు ఆవిరి పట్టి లేని గొంతు తెచ్చుకుని ఆ పాట పాడాను. డిఫరెంట్ వాయిస్ వచ్చింది. పాట హిట్టయింది.

సలహాలిస్తూనే... కాంప్లిమెంట్స్

'నీలో బేస్, హై పిచ్ బాగా పలుకుతున్నాయి. ఫిమేల్ సింగర్‌కి ఇలా రెండూ పలకడం చాలా కష్టం. బాగా సాధన చేసి మంచి పేరు తెచ్చుకోవాలి. కంపోజర్ భావాన్ని తొందరగా అర్థం చేసుకోగలుగుతున్నావు. దాన్ని ఇంకా మెరుగుపరచుకోవడానికి ప్రయత్నించు' అంటూ పెద్దలు సలహాలిస్తూనే కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.

చిన్ననాటి కల

యాంకరింగ్ నా చిన్ననాటి కల. సుమ, ఝాన్సీ గారిలా యాంకరింగ్ చేయాలనుకునేదాన్ని. ఈ టీవీలో 'బీట్స్' అనే ప్రోగ్రామ్‌కు మొదటిసారి యాంకరింగ్ చేశాను. ఇది చేస్తుండగానే 'సరిగమప'లో అవకాశం వచ్చింది. 'హరేరామ'లో సింధుతులానికి డబ్బింగ్ చెప్పాను. ఇదే తొలి చిత్రం కావడంతో, టైం ఎక్కువ తీసుకున్నాను. మొదట్లో యాంకరింగ్ కష్టమనిపించింది. 'సరిగమప' పది ఎపిసోడ్లు? గడిచేటప్పటికి అలవాటైపోయి, ఇప్పుడు ఈజీగానే ఉంది. ఓ పది చిత్రాలకు డబ్బింగ్ చెబితే ఇదీ అలవాటైపోతుందేమో!

చిత్రగారిని ఫాలో అయితే చాలు...

గాయనిగా చిత్ర, శ్రేయా ఘోషల్‌లా పైకి ఎదిగి, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, యాంకర్‌గా, సింగర్‌గా సునీత గారంత పేరు తెచ్చుకోవాలన్నది నా గోల్. చిత్రగారి నుంచి నేర్చుకోవాల్సింది చాలా... చాలా... ఉంది. పాడడంలోగానీ, బిహేవియర్‌లోగానీ ఆమెను ఫాలో అయితే చాలు, ఇంకేమీ అవసరం లేదు.

'ఈ అమ్మాయి అప్ కమింగ్ సింగర్. యాంకరింగ్ కూడా చేస్తోంది..' అని కాలేజీ యాజమాన్యం భావించి అటెండెన్స్ తక్కువైనా లెక్కలోకి తీసుకోకుండా కన్సిడర్ చేసి నన్ను ప్రోత్సహిస్తున్నారు. ముందుగా మా కాలేజీవారికి థ్యాంక్స్ చెప్పుకుంటున్నాను. ❋

ఆహార సంక్షోభానికి సమాధానం

సముద్రం నుండి జీవ-ఇంధనం

ఎస్. వెంకట్రావు

జీవ-ఇంధనం.....ఇప్పుడు ఈ పదం ప్రపంచ వ్యాపితంగా పెద్ద చర్చనీయాంశమైంది. ఆధునిక ప్రపంచంలో ఇంధన వినియోగం పెరిగిపోతున్న కొద్దీ, భూమి పొరల్లో లభిస్తున్న చమురు సంపద తరిగిపోతూ దాని ధరలు పెరిగిపోతున్న కొద్దీ మనిషి అనేక రకాల ప్రత్యామ్నాయ ఇంధనాలవైపు పరుగులుతీస్తున్నాడు. ఈ క్రమంలోనే జీవ-ఇంధనాన్ని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నాడు. మొక్కజొన్న, చెరుకు, సోయా చిక్కుడు ఒకటేమిటి పులియబెట్టి, ఇంధనంగా తయారుజేయగల ప్రతి పంటనూ జీవ ఇంధనం కోసం మళ్లించే క్రమం ప్రారంభమైంది.

కాని ఇది ప్రస్తుతం అనేక అనర్థాలకు దారి తీస్తోంది. మనుషులు తినే ఆహారాన్ని కార్లు, వాహనాలు నడిపే ఇంధనంగా మార్చడం వల్ల ప్రపంచ వ్యాపితంగా ఆహార ధరలు పెరిగిపోయాయి. ఆహార సంక్షోభం ఏర్పడింది. 100 కోట్లమంది పేద ప్రజలు ఆకలి చావులకు దగ్గర పడ్డారు. 33 దేశాల్లో ఆహారం కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన అమెరికాతో సహా అన్ని దేశాల్లో ఆహార పదార్థాల ధరలు చుక్కలనంటుతుండడంతో ప్రజల బ్రతుకులు దుర్భరమవుతున్నాయి. ఇంతటి అనర్థం జరుగుతోంది గనుకనే ఇప్పుడు జీవ-ఇంధన ఉత్పత్తికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా ఆందోళన జరుగుతోంది. ధనికుల ముఖ్యంగా అమెరికా వంటి ధనిక దేశాల ఇంధన దాహం తీర్చడం కోసం పేద దేశాల ప్రజల పొట్టలు మాడ్చడం అమానుషమన్న విమర్శ రోజురోజుకూ విస్తృతమవుతోంది.

కాని శిలాజ ఇంధనం (పెట్రోల్, డీజిల్ వగైరా)తో పోలిస్తే బయో-ఇంధనం వల్ల అనేక ఉపయోగాలున్నాయి. జాగ్రత్తలు తీసుకోకపోతే అనేక అనర్థాలు కూడా ఉన్నాయి. ఉపయోగాలేమంటే, ఇవి పర్యావరణ రీత్యా ఉపయోగకరమైనవి. వాతావరణంలో భూగోళాన్ని వేడెక్కించే వాయువుల పెరుగుదలకు తోడ్పడవు. శిలాజ ఇంధనం వాడుతుంటే తరిగిపోతుంది. కాని జీవ-ఇంధనం అలా కాదు. ఎంతగా పండించుకుంటే అంతగా ఇంధనాన్ని మళ్లీమళ్లీ ఉత్పత్తి చేసుకోవచ్చు. పునరుత్పాదక (రెన్యువబుల్) ఇంధనమన్న మాట.

కాని జీవ-ఇంధనాలతో అనేక సమస్యలు కూడా ఉన్నాయి. పైన చెప్పిన ఆహార సంక్షోభం ఈ సమస్యల్లో పెద్ద సమస్య. జీవ-ఇంధనం ఉత్పత్తి కోసం పెద్ద ఎత్తున ఆహార పంటలు మళ్లించడం, భూమిని కేటాయించడం ఒక ఎత్తయితే, జట్రోపా వంటి మొక్కల పెంపకం కోసం అడవులను కేటాయించడం మరో సమస్య. దీనివల్ల జీవ వైవిధ్యం దెబ్బతినడం, అడవులు నాశనం కావడం జరుగుతుంది. బయో-టెక్నాలజీలో అభివృద్ధి జరుగుతున్న కొద్దీ జీవ-ఇంధనాన్ని ఉత్పత్తి చేసే భూమి పరిమాణం తగ్గుతుందనుకున్నా ఆ మేరకు ఇంధన వినియోగం పెరుగుతూనే ఉంటుంది గనుక పంటలు పండించే భూమిపై ఒత్తిడి వస్తూనే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

అయితే శాస్త్రవేత్తలు ఇప్పుడు ఈ సమస్యలకు తాము సరైన పరిష్కారం కనుగొన్నామని అంటున్నారు. పరిష్కారం కొత్తగా కనుగొన్న విషయం ఏమీ కాకపోయినా కొత్త మార్గం అని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. సముద్రంలో పెరిగే నాచు (సీ వీడ్) నుండి బయో-ఇంధనం తయారుచేయడమే ఈ పరిష్కారం అని వారంటున్నారు.

భూమి మీద నేల ఉపరితలం 30 శాతం ఉంటే సముద్ర ఉపరితలం 70 శాతం ఉంది. అంటే భూమికన్నా రెండు రెట్లుకన్నా ఎక్కువ సూర్యరశ్మిని సముద్ర ఉపరితలం స్వీకరిస్తోంది. ఈ సూర్యరశ్మిని ఉపయోగించుకుని సముద్రంలో పచ్చని నాచుకణాలు (ప్లాంక్టన్లు) పెరుగుతున్నాయి. ఈ నాచుకణాల మీద ఆధారపడే సముద్రంలోని సకల జీవరాశులూ మనుగడ సాగిస్తున్నాయి. అంటే ఇప్పుడు మనకు లభించే సముద్ర మత్స్య సంపద అంతటికీ ఆహారం ఈ సముద్ర నాచుకణాలేనన్న మాట. 2004 లెక్కల ప్రకారం 2,80,000 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపద ఉత్పత్తి అవుతుంటే దాన్లో 91.5 శాతం ఆసియా, పసిఫిక్ ప్రాంతం నుండే లభిస్తోంది. దీనికి కారణం ఈ ప్రాంతాల్లో సూర్యరశ్మి ఎక్కువగా ఉండడం వల్ల ఇక్కడ సముద్ర నాచు ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది, దాన్ని తిని చేపలు ఇక్కడనే ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. ఈ ప్రాంతంలో సముద్ర నాచు ఉత్పత్తి ఒక పెద్ద వ్యాపారంగా సాగుతోంది. ఏటా 24,000 కోట్ల రూపాయల సముద్ర నాచు ఉత్పత్తి అవుతుంటే అందులో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనే 99.8 శాతం ఉత్పత్తి అవుతోంది. మన దేశం కన్నా ప్రధానంగా చైనా, జపాన్, కొరియాలు ఈ సముద్ర నాచును ఎక్కువగా ఉత్పత్తి చేసుకుని వినియోగించుకుంటున్నాయి. ఇక్కడి ప్రజలు దీన్ని ఆహారంగా తీసుకుంటారు. ఇంకా ఎరువుల ఉత్పత్తికీ, జంతువుల దాణాకూ ఉపయోగిస్తారు. ఇటీవలి కాలంలో ఆల్జిన్, ఆగర్ వంటి కొన్ని రకాల ఫైకో కొల్లోయిడ్స్ ఉత్పత్తికి వీటిని ఉపయోగించుకుంటున్నారు.

ఇప్పుడు ఈ సముద్ర నాచును బయో-ఇంధన ఉత్పత్తికి ఉపయోగించుకోవచ్చంటున్నారు అమెరికాలోని ఉడ్స్ హోల్ ఓషియనోగ్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్, హార్బర్ బ్రాంచ్ ఓషియానోగ్రఫిక్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలు. బయో-ఇంధన ఉత్పత్తిని భూమ్మీద 30 శాతంగా ఉన్న నేల మీదనుండి 70 శాతంగా ఉన్న సముద్రం మీదికి తరలిస్తే రానున్న కాలంలో బయో-ఇంధనం వల్ల ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చునని వారి వాదన. సముద్రంలో పెద్ద ఎత్తున నాచును పెంచి దాని నుండి బయో-ఇంధనాన్ని విస్తృత స్థాయిలో ఉత్పత్తి చేయవచ్చు. నేల మీద బయో-ఇంధన పంటలకున్నట్లు ఇక్కడ నీటి సమస్య ఉండదు. ఎందుకంటే సముద్రంలో నీటికి కరువేమిటి? అలాగే భూమ్మీదపడే సూర్యరశ్మిలో 70 శాతం సముద్రాలపైనే పడుతోంది. అందువల్ల సముద్రాల్లో నాచు పెంపకం సులువు, భవిష్యత్తులో మానవాళికి చాలా లాభదాయకం అని వారు చెబుతున్నారు. ఇయితే ఇక్కడ ఒక చిక్కు ఉంది. సముద్రంలో నాచు పెంచాలంటే దానికి పెద్ద ఎత్తున పోషకాలు కావాలి. అంటే ఎరువులు అందించాలి.

సముద్రంలో నాచు పెంచే ప్రాంతానికి ఎరువులు అందించడమంటే అది ఇతర సముద్ర జీవరాశులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. అంటే సముద్ర పర్యావరణానికి పెద్ద హాని జరుగుతుందన్న మాట. ఈ హాని లేకుండా చేయాలంటే నగరాలు, నివాస ప్రాంతాలనుండి వచ్చే మురుగు నీటిని ఎరువులుగా వాడుకోవచ్చునని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీని వల్ల రెండు రకాల లాభాలున్నాయి. ఒకవైపు మురుగునీరు శుభ్రమవుతుంది. మరోవైపు నాచుకు ఆహారం అభించి అది ఏపుగా పెరిగి బయో-ఇంధన ఉత్పత్తికి తోడ్పడుతుంది. అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం కొన్ని దుంగలను సముద్రంలో వదిలిపెట్టడం వల్ల వాటికి నాచుమొక్కలు అంటుకుని పెరుగుతున్నాయి. ఈ నాచును ఎప్పటికప్పుడు తొలగించి ఆహారంగానూ, ఎండబెట్టి వంటచెరుకుగానూ ఉపయోగిస్తున్నారు. ఎండబెట్టిన నాచుతో నీళ్లు మరిగించి టర్బయిన్లు తిప్పడం ద్వారా విద్యుదుత్పత్తి కూడా చేయవచ్చు.

మొత్తం మీద భవిష్యత్తులో సముద్రంలోని నాచు ఇంధన ఉత్పత్తికి ఒక పెద్ద వనరుగా మారబోతోందన్న మాట. ఇప్పటికే కోస్టారికాలో నడుస్తున్న సీ గార్డెన్స్ ప్రాజెక్టులో ఇటువంటి పరిశోధనలు జరుగుతున్నాయి. కోస్టారికా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు నడుస్తోంది. ❋

ఓ మంచి పుస్తకం

వందేళ్ల చరిత్ర సారం...!

తెర

ఎప్పుడైనా ఎవరికైనా పురోగమనం ఎంత ఉత్సాహంగా వుంటుందో ప్రతిష్టంభన లేదా తిరోగమనం అంత నిస్పృహ కల్గిస్తుంటుంది. అయితే లోతుగా పరిశీలిస్తే తిరోగమనం అనేది తాత్కాలికమేనని తెలుతుంది. ఈ ఆటు పోట్ల వెనక ఒక చారిత్రిక క్రమం వుంటుందని నిరూపించారు ప్రసిద్ధ చరిత్ర కారుడు ఐజాజ్ అహ్మద్. ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన ఆంగ్ల పుస్తకం 'ఏ రిఫ్లెక్షన్ ఆఫ్ అవర్ టైమ్స్' వంద పేజీల లోపే వున్నా వందేళ్ల చరిత్రను అమోఘంగా ఎరుక పరుస్తుంది. చరిత్రలో విప్లవం, విద్రోహశక్తుల పునరుద్ధరణ, విప్లవ శక్తుల పున:ప్రతిఘటన అన్నవి ఒక క్రమంలో సాగుతుంటాయనేది ఈ పుస్తక ప్రధాన సారాంశం. ఈ పుస్తకంలో మొత్తం ఏడు అధ్యాయాలున్నాయి. ఇవి 2000 జనవరి- 2001మే నెలల మధ్య కాలంలో ఫ్రంట్‌లైన్ పత్రికలో ధారావాహికంగా వచ్చాయి.



'ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసమూహములు' అని ప్రశ్నించాడు మహాకవి. నిరంతర గమనశీలమైన కాలం ఆటు పోట్ల మయంగా సాగిపోతూనే వుంటుంది. కాలానికి సార్థకత కార్యాచరణే. రైలు ప్రయాణంలో చెట్టూ చేమ వెనక్కు పోతున్నట్టు కనిపిస్తున్నా నిజానికి మనమే ముందుకు పోతుంటాము. మనం కదలకుండా వుండిపోతే అవీ ఆగిపోతాయి. కాలం కూడా అంతే. మన క్రియాశీలతను బట్టి వేగంగా గడిచిపోతున్నట్టనిపిస్తుంది. నిస్తేజంగా వుంటే ఎంతకూ కదలని స్థితి కనిపిస్తుంది. ఇది దైనందిన జీవితానికే గాక మొత్తం మానవాళి చరిత్రకూ వర్తిస్తుంది. కొన్ని సార్లు 'వెనకపట్టు' పట్టినట్టు, కొన్ని సార్లు శరవేగంతో సంఘటనా భరితంగా కదలిపోయినట్టు అనిపిస్తుంటుంది.

'విప్లవ శతాబ్దం' అన్నది మొదటి వ్యాసం. ఈ శతాబ్దం ఎవరిది శతాబ్దం సహస్రాబ్దం ఎవరిది అన్న ప్రశ్నలతో మొదలవుతుంది. 20వ శతాబ్దిలో అనేక అనుకూల లక్షణాలు విధ్వంసక లక్షణాలూ వున్నాయి. శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలు అంతకు ముందే వున్నా ఈ శతాబ్దిలోనే మానవ జీవిత స్వరూపాన్ని మార్చి వేశాయి. ఫలితంగా ఉత్పత్తి శక్తులు విపరీతంగా పెరిగాయి. అంతకు ముందున్న అన్ని శతాబ్దాల కన్నా మానవ ఉత్పత్తి సామర్థ్యం అపారంగా పెరిగింది. పారిశ్రామికోత్పత్తిలోనూ, సమాచార రంగంలోనూ ఇది బ్రహ్మాండంగా కనిపించింది. మరో వైపున విధ్వంసం కూడా అదే స్థాయిలో కానవచ్చింది. అణు విస్ఫోటనంతో అసలు మానవజాతి ఈ భూ మండలంపై మనగలుగుతుందా అన్న సందేహాలూ వ్యక్తమైనాయి. శతాబ్ది ముగింపునకు వచ్చేసరికి చరిత్రాంతం, జాతి రాజ్యాల అంతం, సిద్ధాంత రాజకీయాల అంతం, మహా కథనాల అంతం, సోషలిజం అంతం, వగైరా చాలా చాలా 'అంతాల' కథలు వినవచ్చాయి. ఇవన్నీ ఇలా వినిపించడంలో ఉద్దేశాలు కూడా లేకపోలేదు. అయితే ఏది ఎలా వున్నా ఈ శతాబ్ది లో సోషలిజం ప్రధానాంశంగా తయారైంది. దానికి అనుకూలంగానో లేక వ్యతిరేకంగానో మాత్రమే ప్రపంచ పరిణామాలన్ని జరిగాయి. మార్క్స్ ఎంగెల్సులు ఈ యుగంలోనే శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని రూపొందించారు. సోషలిజం, జాతి విముక్తి శక్తుల పురోగమనం చాలా కాలం కొనసాగింది.అందుకు వ్యతిరేకంగా ఫాసిజం కూడా ఈ కాలంలోనే పుట్టింది. రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. బోల్షివిక్ విప్లవం మొదటి దశలో ప్రధాన ఘటన అయితే రెండవ దశలో చైనా విప్లవం వచ్చింది. విప్లవ శక్తులను విముక్తి పోరాటాలను అణచి వేసేందుకు సామ్రాజ్యవాదం భయానకమైన దురాక్రమణలూ, యుద్ధాలూ సాగించింది. ఎట్టకేలకు ఈ శతాబ్ది చివరి దశలో సోవియట్ తూర్పు యూరప్ పరిణామాలతో అమెరికన్ సామ్రాజ్యవాదం ఆధిక్యత సాధించింది. సైనిక, రాజకీయ, ఆర్థిక రంగాలలోనే గాక సమాచార, సాంస్కృతిక రంగాలలో కూడా దేశ దేశాలలో చొరబడింది. దీనివెంటే చరిత్రాంతం వంటి సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. ఈ తిరోగమనాన్ని వెనక్కు మళ్లించకపోతే కొత్త యుగం ప్రారంభం కాదంటూ మొదటి అధ్యాయంలో విహంగ వీక్షణం చేశారు.

'వామపక్షాల లాభనష్టాలు' అన్న రెండవ అధ్యాయంలో రచయిత విప్లవశక్తుల విజయాలను క్రోడీకరించారు. బోల్షివిక్ విప్లవం తర్వాత లెనిన్ చుట్టుపక్కల ఐరోపా దేశాలలోనూ విప్లవాన్ని ఆశించాడు. అలా జరక్కపోగా ఆ దేశమే అంతులేని ధన ప్రాణ నష్టాలకు గురైంది. విప్లవం వచ్చిన వెనువెంటనే సామ్రాజ్యవాద దేశాలు రష్యాను చుట్టుముట్టడంతో బాలారిష్టాలు దాపురించాయి. ఆర్థికోత్పత్తి పదిశాతానికి పడిపోయింది. దాన్ని అధిగమించి 30వ దశకంలో గొప్పగా పురోగమించిన ఆ దేశం రెండవ ప్రపంచ యుద్ధంలో 2 కోట్ల మంది ప్రాణాలను బలి ఇవ్వవలసి వచ్చింది. అలాగే కొరియా వియత్నాం, మరికొన్ని దేశాలలో కూడా ప్రతిఘటనలోగానీ, ప్రదీపశక్తుల దాడిలోగానీ వేలాదిమంది కమ్యూనిస్టులు వూచకోతకు గురైనారు. మరో వైపున రెండు ప్రపంచ యుద్ధాలలోనూ అమెరికా నష్టపోయింది లేకపోగా మరింత పుంజుకుంది. ఇన్ని కారణాల వల్ల సోవియట్ ఉత్పత్తిలో ఎంతగా పురోగమించినా సంపన్న పెట్టుబడిదారీ దేశాలతో తులతూగే స్థితిరాలేదు. అయినా సరే, వున్న వనరులతోనే సోవియట్ యూనియన్ ప్రపంచంలో తొలిసారిగా ప్రజల సంక్షేమానికి బాటలు వేసింది. దీనివల్ల పెట్టుబడిదారీ వ్యవస్థ కూడా పాఠాలు నేర్చుకుని తమ దేశాలలో సదుపాయాలు విస్తరించింది. ప్రపంచ సంస్కృతికి శిఖర సమానులైన ఎందరో మహామహులను కమ్యూనిస్టు సిద్ధాంతమే అందించింది. కార్మిక వర్గ కార్యాచరణ, అత్యున్నత మేధల కలయికవల్లనే సోషలిజం తన శక్తికి మించిన ప్రభావం ప్రసరించగలిగింది. కాని శత్రుశక్తుల కుట్రలను ఎదుర్కోవడానికి రెట్టింపు అప్రమత్తత జీవితంలో భాగమై పోయింది. కమ్యూనిస్టు పార్టీకి ప్రభుత్వానికి తేడా లేకుండా పోయింది. ఆర్థిక పరమైన ప్రతిబంధకాలకు తోడు ఈ అంశాలు ప్రజలలో అసంతృప్తి పెరగడానికి

కారణమైనాయి. పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలలో కాక సాపేక్షంగా వెనకబడిన దేశాలలో విప్లవం జయప్రదమైనందువల్ల కలిగిన అనర్థమిది. దీనికితోడుగా ఇతర కారణాలు.

'ప్రజాస్వామిక ఆకాంక్షల శతాబ్దం' అన్న మూడవ అధ్యాయంలో రచయిత వలసాధిపత్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం వివిధ దేశాలలో సాగిన పోరాటాల సారాంశాన్ని విశ్లేషించారు.వలస దేశాలలో రాజకీయం అన్నది పై వర్గాలకే పరిమితమైన దశ నుంచి జనబాహుళ్యం చొరవకు పరివర్తన చెందింది. ప్రజాస్వామ్యం మానవహక్కుల వంటి వాటికి కొత్త అర్థం వచ్చింది. సోషలిజం ప్రధాన సారాంశమైతే స్వాతంత్ర్య కాంక్ష ద్వితీయ లక్షణంగా ప్రభావం చూపింది.

'వలసవాదం, ఫాసిజం, అంకుల్ షైలాక్' అన్న నాల్గవ అధ్యాయం మన కాలపు సామ్రాజ్యవాదాన్ని అర్థం చేసుకోవడానికి చాలా అవసరమైంది. వలసాధిపత్యం అన్నది 15వ శతాబ్దిలో మొదలైనప్పటికీ 19వ శతాబ్దం వరకూ అది ప్రధానంగా అమెరికా ఖండానికే పరిమితమై వుండేది. 1870ల నుంచే అది వేగం పుంజుకుని 1914లో మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభం నాటికి ప్రపంచంలో 85 శాతం వలసాధిపత్యంలో చిక్కుకుపోయింది. ఈ మధ్య కాలంలోనే పారిశ్రామికోత్పత్తి వేగం కూడా పెరిగింది. ప్రపంచ విభజన పూర్తయిన స్థితిలో 20 వ శతాబ్దం మొదలైంది. పునర్విభజన కోసం యుద్ధాలు తప్పనిసరైనాయి. మొదటి ప్రపంచ యుద్ధంతో యూరప్‌లో జాతి రాజ్యాలు వెలిశాయి. రష్యాలో బోల్షివిక్ విప్లవ విజయంతో ఆసియా ఐరోపాలోని అతి పెద్ద దేశం మారిపోయింది. ఐరోపాలోని ఇంకా అనేక దేశాలలో కూడా విప్లవ పవనాలు వీచాయి గాని ఫలించలేదు. పైగా ఇందుకు వ్యతిరేకంగా ఇటలీలో ముస్సోలినీ, జర్మనీలో హిట్లర్ వంటివారి ఫాసిస్టు సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. రాజ్యం అనేది వర్గస్వభావం కలిగిందని మార్క్సిజం చెబితే దాన్ని జాతుల పేరిట నిర్వచించేందుకు ఫాసిజం ప్రయత్నించింది. పైగా అప్పటికే కార్మికవర్గం బలంగా వున్న దేశాలలోనే ఫాసిజం పెరిగింది. మొదటి దశలో వచ్చిన ఫాసిజానికి దేశభక్తి, జాతి విశిష్టత వంటి మాటలతో కొంత ఆకర్షణ వుండేది. సోషలిజం అనే మాటను కూడా చాలా చోట్ల ఉపయోగించింది. కాని రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీల రాక్షసాలపై రగిలిన నిరసనతో అది అమానవీయతకు పర్యాయపదంగా మారిపోయింది. కాని ఈ అనుభవాన్ని గమనంలో పెట్టుకుని లాటిన్ అమెరికా దేశాలలో, ఆఫ్రికాలలో మరోరూపంలో ఫాసిజాన్ని ప్రయోగించారు. అలాగే రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఫాసిస్టు తరహా సిద్ధాంతాల ప్రబోధంలో అది వరకటి ఆకర్షణ సన్నగిల్లి సామ్రాజ్యవాదానికి తొత్తులు గానూ, స్వదేశాలలో అభివృద్ధి నిరోధకత్వానికి ప్రతిరూపంగా మారింది. ఆరెస్సెస్‌కు కూడా ఇదే వర్తిస్తుంది. సోషలిజం విచ్ఛిన్నమైన తర్వాత ఇది మరింత బాహాటమైన రూపం తీసుకుంది. ఐరోపా దేశాలలోనూ కమ్యూనిస్టు వ్యతిరేక మేధావుల పోకడలు ఇలాగే తయారైనాయి. వలస వ్యవస్థ విచ్ఛిన్నంతోనే మొదటి సారిగా నిజమైన ప్రపంచీకృత ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు వీలేర్పడింది. సోవియట్ విచ్ఛిన్నం దాన్ని మరింత వేగిరపర్చింది. అమెరికా ఆర్థిక సైనికాధిపత్యానికి తిరుగు లేకుండా పోయింది. మహత్తర సాంకేతిక పురోగమనం ఇందుకు గట్టి ప్రాతిపదిక అయింది.

ఈ పూర్వరంగంలోనే మనం ఇప్పుడు చూస్తున్న ప్రపంచీకరణ నిలదొక్కుకున్న వైనాన్ని ఐజాజ్ తదుపరి అధ్యాయంలో వివరించాడు. ప్రస్తుతం దీనికి ఏకైక నాయకురాలు అమెరికానే. అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి దీనికి మూల పీఠం. డబ్ల్యుటివో వగైరాలు ఇందుకు సాధనాలు. కులం, మతం, సంస్కృతి వగైరాలన్నీ ఈ క్రమంలో సరుకులుగా మారాయన్నారు.ఈ శతాబ్దంలో భారత దేశ పరిస్థితిని పరిణామాలనూ తదుపరి అధ్యాయంలో చర్చించారు. తొలి దశలో ప్రగతిశీల ప్రజాస్వామిక శక్తుల వెల్లువ వున్న స్థితి పోయి 1998 నాటికి ఒక ఆరెస్సెస్ వాది దేశ పతాకాన్ని ఎగరేశాడంటూ ముగించారు.

'ఆశాభావానికి ఆధారాలు' అన్న ఆఖరి అధ్యాయంలో రచయిత ప్రపంచంలో పరిణామ క్రమాల వెనక తర్కాన్ని విశ్లేషించారు. విప్లవాత్మక పరిణామాల తర్వాత పునరుద్ధరణ శక్తులు సవాళ్లు విసరడం తర్వాత తిరిగి పురోగామి శక్తులు నిలదొక్కుకోవడం ఎప్పుడూ జరుగుతున్నది. ఇరవయ్యవ శతాబ్ది చివరలో వచ్చిన ప్రతికూల పరిణామాలూ అలాంటివే. వీటి తర్వాత తిరిగి ప్రతిఘటన పర్వం ప్రారంభమవుతుంది. ఇప్పటికే ప్రపంచీకరణ తాకిడికి వ్యతిరేకంగా సాగే పోరాటాలలో, లాటిన్ అమెరికా దేశాల ఎన్నికల తీర్పుల్లో దీని సూచనలు గోచరిస్తున్నాయని ఐజాజ్ వివరించారు. వామపక్షం మారిన ప్రపంచ పరిస్థితులనూ వైవిధ్య భరితమైన సామాజిక అంశాలనూ గమనంలోకి తీసుకుని సరికొత్త పోరాట రూపాలనూ, కార్యాచరణ రీతులనూ నిర్ణయించుకోవాలన్న పిలుపుతో ముగించారు.

ఈ పుస్తకం ప్రతిపేజీలోని ప్రతి వాక్యంలోనూ అంతులేని సమాచారం లభిస్తుంది. ప్రపంచ పరిణామాలను అర్థంచేసుకోవడానికి అవసరమైన విశ్లేషణలూ, సూత్రీకరణలూ వుంటాయి. సులభమైన శైలిలో వున్నందువల్ల కొద్దిపాటి ఆంగ్ల భాషా జ్ఞానం వున్నవారైనా అర్థం చేసుకోగలుగుతారు. చరిత్ర పట్ల సరైన అవగాహన కోరేవారంతా తప్పక చదవాల్సిన పుస్తకమిది. ❊

ఎ రిఫ్లెక్షన్ ఆఫ్ అవర్ టైమ్స్
ఐజాజ్ అహ్మద్
వెల : 100/-
పేజీలు : 95
ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌస్, ఇంటి.నం.1-1-187/1/2, వివేక్‌నగర్, చిక్కడపల్లి, హైదరాబాదు- 20.

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.
ఫోన్ : 08732223622





కథా నిలయం
శ్రీకాకుళం

జీవన దృశ్యాలను బంధించిన 'నెమలి కన్ను'



జీవన గమనంలో ప్రతి ఒక్కరికీ ఎన్నెన్నో సంఘటనలు ఎదురవుతూ ఉంటాయి. కొన్ని స్వీయ సంఘటనలయితే మరెన్నో ఇతరులకు సంబంధించినవి అయి ఉంటాయి. స్వీయ అనుభవాలతో పాటు వాటిలో కొన్ని విన్న సంఘటనలూ ఉంటాయి. ఆ సంఘటనలకు సంబంధించి కొన్ని మరీ ఆసక్తికరంగా ఉంటాయి. మరికొన్ని రోజూ విన్నట్టుగానే ఉంటాయి. కొన్ని విని మరిచిపోయేట్టుగా ఉంటాయి. జీవితంలో ఎదురయ్యే ఇలాంటి సంఘటనలు అందరికీ అనుభవమే, కానీ అదే రచయితలైతే ఏంచేస్తారో మనకు ఈ నెమలికన్ను కథల సంపుటి చదివితే తెలుస్తుంది. కథా రచయిత భూపాల్ ఈ పుస్తకంలో పైన ఉపోద్ఘాతంలో చెప్పినటువంటి విషయాలను అనేకం చిన్న కథల రూపంలో పొందుపరిచారు. 'నెమలికన్ను' అని అందమైన పేరు పెట్టారు. నెమలికి రెండు కన్నులే కాకుండా ఒళ్ళంతా నెమలీకల నిండా కన్నులే కదా! అవి ఎంత అందంగా ఉంటాయి. బహుశా అవి అంత ఆకర్షణీయంగా ఉండటం వల్లే రచయిత ఈ పుస్తకానికి ఆ పేరు పెట్టారేమో! ఏ ఉద్దేశ్యంతో పేరు పెట్టినా నిజంగా ఈ పుస్తకంలోని చిన్న కథలు మాత్రం నిజంగా పేరుకు తగ్గవే.

మొదటి కథే 'ఆడపిల్ల తండ్రి' పాఠకుడిలో ఒక మెరుపు మెరిపిస్తుంది. 'ఆడపిల్లలు గల తండ్రినమ్మా! పిల్ల పెండ్లి పెట్టుకున్న, డబ్బు లేదు. దయచేసి మీకు తోచింది ఇచ్చి నా బిడ్డ పెండ్లి అయ్యేలా చూడండి తల్లీ' అంటూ అందర్నీ ప్రాధేయపడే ఆ కథలోని తండ్రిని చూసి పాఠకుడికి కళ్ళలో నీళ్ళు తిరుగుతాయి. అయితే ఆ చిన్న కథ పూర్తయి చివరలో ఆ ఆడపిల్లల తండ్రి 'బహురూపి వేషధారి' అని తెలిసి ఆశ్చర్యపోతాం. హృద్యంగా కథ రాసిన రచయితను అభినందించకుండా ఉండలేం. వేషధారి అయినా ఆ పాత్రను తీర్చిదిద్దిన తీరు పాఠకుడిని కదిలిస్తుంది. గుర్తుండిపోయే పాత్రగా మిగుల్తుంది. 'లిఫ్ట్' అనే మరో కథలో ప్రధాన పాత్ర తన స్కూటర్ మీద వెళ్తూ అడిగిన అందరికీ కాదనకుండా లిఫ్ట్ ఇస్తుంటాడు. ఎప్పుడూ అతని స్కూటర్ మీద ఎవరో రెండో వ్యక్తి తప్పని సరిగా ఉండేవాడు. అతని విశాల సేవా దృక్పథానికి అందరూ అభినంది స్తుంటారు. అయితే కొంతకాలంగా అతని స్కూటర్ మీద రెండో వ్యక్తి ఎవరూ కనపడటం మానేస్తారు. అనుమానం వచ్చిన సన్నిహితులు ఆ విషయం అడుగుతారు. 'నేనే లిఫ్ట్ ఇవ్వడం మానేశాను' అని సమాధానం చెప్తాడు. లిఫ్ట్ ఇవ్వడం వల్ల అతనికి ఎదురయిన సంఘటన వల్ల తను ఆ నిర్ణయం తీసుకుంటాడు. అది తెలుసుకోవాలంటే మీరు కథ చదవాల్సిందే. ఇలాంటివే రోజూ మన నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక సంఘటనలను కథల రూపంలో రికార్డు చేశారు. చిన్న చిన్న కథలుగా మలిచిన తీరు బావుంది. ఒక్కో కథ ఒకో దృశ్యంగా శ్రద్ధగా రచయిత తీర్చిదిద్దారు. ఒక కథలో చిన్న పిల్లవాడు తప్పిపోవడం, తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన ఒక చిన్న దృశ్యంగా మనకు చూపిస్తారు. ఇంకో కథలో ఇరుగు పొరుగు కుటుంబాల్లోని ఇద్దరు స్త్రీలు తమ మధ్య వున్న వైరం వల్ల పూనకం తెచ్చుకుని ఆ సాకుతో ఇద్దరూ కొట్టుకోవడం రచయిత చమత్కారంగా పాఠకులకు చెబుతారు. ఇట్లాంటి సంఘటనలు చాలా వరకు పాఠకులకు కూడా అనుభవంలో ఉంటాయి. అందువల్ల కథల్లో లీనమైపోవడానికి అవకాశం ఉంది. అయితే కథలన్నింటిలో అంతర్లీనంగా మానవీయకోణం కనబడ్తుంది. అదేవిధంగా ఏ పరిస్థితుల్లో మనుషులు ఆ విధంగా ప్రవర్తిస్తారు? అనే విషయం పాఠకులకు సూచనప్రాయంగా తెలుస్తుంటుంది. చక్కటి భాష, అవసరమైన చోట సహజమైన మాండలీకం కథలకు ప్రాణంగా ఉన్నాయి. ఎక్కడా అతిశయోక్తితో కూడిన సంఘటనలు ఉండవు. కొన్ని కథలలో నాటకీయత కనబడినా అది అంతగా పట్టించుకునేదీ కాదు. మొత్తంగా మంచి చిన్న కథల సమాహారం 'నెమలికన్ను'.

నెమలికన్ను
చిన్న కథల సంపుటి
పేజీలు: 164, వెల: రూ 63/-,
ప్రతులు దొరుకు చోటు: ఎం.సద్గుణ, **2-2-985,** అంబర్‌పేట్, హైదరాబాద్- 500 013 మరియు అన్ని ప్రముఖ పుస్తకాల షాపులు.

వరప్రసాద్

తానాషా - హాసనీయం

సంకలనం : శిష్టా లక్ష్మీపతిశాస్త్రి

వెల: **75/-**
పేజీలు : **112,**
ప్రతులకు : నవోదయ బుక్ హౌస్, విశాలాంధ్ర బుక్ హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్.

హైదరాబాదు
నాడు-నేడు

శిష్టా లక్ష్మీపతిశాస్త్రి
వెల: **50** రూ.
పేజీలు : **91,**
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ (అన్నిశాఖలు), ప్రజాశక్తి బుక్ హౌస్, చిక్కడపల్లి, నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ, సూర్య ప్రచురణలు, హైదరాబాదు.

అంతర్వీక్షణం

రొక్కం కామేశ్వరరావు
వెల: **60** రూ.
పేజీలు: **49,**
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్, కారల్ మార్క్స్ రోడ్, విజయ వాడ, నవోదయ బుక్‌హౌస్, యువర్ బుక్‌షాప్, బరంపురం.

ధ్వంస రచన

వల్లూరు శివప్రసాద్

వెల:**15**రూ.
పేజీలు : **31,**
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, **4-1-435,** బ్యాంకు స్ట్రీట్, విజ్ఞాన భవన్, హైదరాబాదు- **500 001.**

పే...ద్ద ఆల్బమ్

వావ్...! ఏంటిది ఈ ఫొటోల ముందు మనుషులు ఇంత చిన్నగా వున్నారు! కొంపదీసి మనుషులే పొట్టివాళ్లా! అన్న అనుమానం వస్తుంది. నిజానికి...ఈ ఫొటోలే పే...ద్ద..వి. ఇంత పెద్ద ఫొటోలు పెట్టిన ఆల్బమ్ ఇంకెంత పెద్దగా వుంటుందో ఊహించుకోండి! 4×3 మీటర్ల కొలతలున్న ఈ ఆల్బమ్ బరువు సింపుల్‌గా వెయ్యి కిలోలే. జపాన్‌కు చెందిన హితోమి టొయామాకు ఈ పే...ద్ద ఆల్బమ్ ఆలోచన వచ్చింది. వియత్నాం మహిళలకు సంబంధించిన 53 ఫొటోలతో ఈ ఆల్బమ్‌ను రూపొందించారామె. అన్నట్టు ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఆల్బమ్ కేటగిరీలో ఇది గిన్నిస్ రికార్డు కూడా సృష్టించింది.

చూటీ

రుణం

కథా నిలయం
శ్రీకాకుళం



ఓసారి సుందరమూర్తి భార్యకు జబ్బు చేసింది. ఊళ్లో వున్న వైద్యులందరికీ చూపించాడు. తగ్గుముఖం పట్టకపోగా మరింత పెరిగింది. ఇంక పొరుగూళ్లో వున్న పెద్ద వైద్యులకు చూపించాలని అనుకుంటాడు. కానీ అందుకు అవసరమైన డబ్బు లేదు. ఏం చేయాలో పాలుపోలేదు. ప్రాణం మీదకు వచ్చినప్పుడు రాజాస్థానంలో రుణం ఇస్తారని తెలుసు. కాకపోతే దానికి వడ్డీ కూడా వసూలు చేస్తారు. లేకపోతే రాజుగారు ఊరుకోడు. అసలే ఆయనకు డబ్బు పిచ్చి. అయినా అవసరం తనది. అడగక తప్పదు. కానీ ఎలా అడగాలా అని ఆలోచించసాగాడు.

'ఎలాగేముంది? వున్న విషయమే చెప్పు' అన్నారు స్నేహితులు.

మిత్రుల మాట ప్రకారం రాజుగారి దగ్గరకెళ్లి

"మహారాజా! నా భార్య జబ్బు పడింది. ఎందరెందరికో చూపించాను. పైకం కరిగిపోయిందిగానీ జబ్బు తగ్గలేదు. వంద రూకల రుణం ఇప్పిస్తే... పెద్ద వైద్యులకు చూపిస్తాను. దయచూపిస్తారా!" అనడిగాడు.

అసలే రాజుగారు పరమ పిసినారని పేరుంది. రుణం ఇవ్వడానికి ఇస్తాడు కానీ తీర్చేదాకా వదిలిపెట్టడు. అందుకే రాజాస్థానంలో పనిచేసేవారెవరైనా ఆయన దగ్గరకు వెళ్లి డబ్బు అడగడానికి జంకుతారు.

"దానికేం భాగ్యం సుందరమూర్తీ... మన ఆస్థానంలో ఎందరికివ్వలేదు? నువ్వూ తీసుకెళ్లు. మన కోశాధికారికి ఇప్పుడే చెప్తాను. కాకపోతే ఈ రుణం కచ్చితంగా ఎప్పుడు తీరుస్తావో చెప్పాలి సుమా!" అన్నాడు.

తను తీసుకున్న అప్పు ఎప్పుడు తీర్చేదీ చెప్పి మరీ కోశాధికారి దగ్గర డబ్బు తీసుకెళ్లాడు సుందరమూర్తి. ఆ పైకంతో భార్యకు వైద్యం చేయించాడు. ఆమె త్వరలోనే కోలుకొంది. అంతా సంతోషించారు.

☆☆☆☆

అలా రోజులు గడిచిపోతున్నాయి. కానీ ఆస్థానంలో తీసుకున్న రుణం మాత్రం తీర్చలేదు సుందరమూర్తి. మహారాజుకి ఓరోజు ఈ విషయం గుర్తొచ్చి కోశాధికారిని అడిగాడు. అతను ఇవ్వలేదన్నాడు. ఈ విషయమై సుందరమూర్తిని పలు మార్లు గుర్తుచేసినా ఫలితం కనిపించలేదన్నాడు. దాంతో మహారాజుకి చిర్రెత్తుకొచ్చింది. ఓరోజు తనే మూర్తి ఇంటికెళ్లాలని నిర్ణయించుకున్నాడు మహారాజు.



వెళ్లేసరికి...సుందరమూర్తి మంచంమీద వున్నాడు. అతని తల్లి, భార్య చెరో వైపున కూర్చుని ఏడుస్తున్నారు. మహారాజుని చూచి...

"రాజా! వచ్చారా!! ఒక్కగానొక్క కొడుకు చావుబతుకుల మధ్య ఇలా పడున్నాడు. వాడు మీ రుణం తీర్చకుండానే చనిపోతున్నందకు ఎంతగానో బాధ పడుతున్నాడు...." అంటూ భోరున ఏడ్చారు.

ఆ స్థితిలో మహారాజు కూడా మెత్తబడ్డాడు. "పర్వాలేదమ్మా! నా రుణం తీర్చకపోయినా పర్వాలేదు. అతను బతికితే చాలు..." అన్నాడు.

రాజుగారు ఆ మాట అన్నాడో లేదో! సుందరమూర్తి ఠక్కున మంచంలోంచి లేచి పరుగెత్తుకుంటూ రాజుగారిని కౌగలించుకొని "మహారాజా! నేను మీ అప్పు తీర్చకుండానే చనిపోతానేమోనని ఎంతో బాధపడ్డాను. కానీ నాకా బాధ తప్పింది. ఇంక నేను చనిపోయినా పర్వాలేదు" అన్నాడు.

"పిచ్చి సుందరమూర్తీ...నువ్వు ప్రాణ గండం నుంచి బయటపడ్డట్టే. గమనించావా! నువ్వు మంచంలోంచి లేచావు. పరుగెత్తావు. ఇంక నువ్వు పరిపూర్ణ ఆరోగ్యవంతుడవయ్యావు..." అన్నాడు సంతోషంగా.

'ఓ..డబ్బు పిచ్చి రాజా! ఆ విషయం నాకూ తెల్సు. నీకు తెలియనిదే ఒక విషయముంది. నేను కావాలనే ఈ నాటకం ఆడాను. నువ్వు ఉద్యోగులకు రుణం ఇచ్చినా వడ్డీలకు వడ్డీలు కట్టి వసూలు చేస్తావని తెలిసే...నీకు బుద్ధి చెప్పాలనే ఇలా చేశాను...' అనుకుంటూ

"నిజమే మారాజా!" అన్నాడు సంతోషంగా.

ఆ విషయం రాజుకీ అర్థమైనా కక్కలేక మింగలేక నవ్వుతూ వెళ్లిపోయాడు రథంలో.